తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి :02, సంచిక : 351 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, ఆదివారం మార్చి 30, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur






# హైదరాబాద్‌లో లింక్ రోడ్ల నిర్మాణం

☛ట్రాఫిక్ రద్దీని తగ్గించేలా నిర్మాణాలు ☛భూసేకరణకు వెనకాడకుండా రోడ్లు ☛అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మార్చి29(తెలుగు వెలుగు):** హైదరాబాద్ నగరంలో ప్రజావసరాలకు అనుగుణంగా లింక్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రోడ్ల విస్తరణకు అవసరమైన చోట బూసేకరణ చేపట్టాలని, ధర ఎక్కువైనా వెనక్కి పోవద్దని అన్నారు. ఆయా రహదారుల నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు వారికి సమయం కలిసి వచ్చేలా ఉండాలని, ఈ క్రమంలో అదనపు భూసేకరణకు కొంత అధిక వ్యయమైనా వెనుకాడవద్దని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాజధాని నగరంతో పాటు హెచ్ఎండీఏ పరిధిలో హైదరాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న అనుసంధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 49 రోడ్ల నిర్మాణం, విస్తరణపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల మధ్య అనుసంధానత పెంచడం, ప్రజలు ఎటువంటి అవాంతరాలు లేకుండా రాకపోకలు సాగించేందుకు వీలుగా రహదారుల నిర్మాణం ఉండాలని సీఎం ఆదేశించారు. ఈ క్రమంలో విశాల ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని సీఎం అన్నారు. అనుసంధాన వివరాలు 2లో



# ఉచిత పథకాలతో రాష్ట్రాలు దివాలా...

- జీతాలు ఇవ్వడానికే కష్టంగా మారిన పరిస్థితి
- ఓట్ల కోసం ఫ్రీ పథకాలు సరైనవి కావు
- భవిష్యత్‌లో మళ్లీ అప్పులు పుట్టని పరిస్థితి
- ఏకకాలంలో ఎన్నికలు దేశానికి శ్రేయస్కరం
- ఇందిరాగాంధీ ప్రభుత్వాలను కూల్చడంతోనే అడపాదడపా ఎన్నికలు
- విజయవాడ సదస్సులో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**విజయవాడ,మార్చి29(తెలుగు వెలుగు):** ఫ్రీ పథ కాలతో ఉద్యోగులకు జీతాలుకూడా చెల్లించలేని దుస్థితికి తెలుగు రాష్ట్రాలు వచ్చాయని, అప్పులు తీర్చే మార్గాలు చూపకపోతే కొత్తగా అప్పులు ఇవ్వని పరిస్థితి రావాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. అన్నీ ఫ్రీ.. ఫ్రీ.. అంటూ ఓట్ల కోసం జనాన్ని ఆకట్టు కుంటున్నారు. జీతాలు కూడా చెల్లించలేని పరిస్థి తికి తెలుగు రాష్ట్రాలను తెచ్చారు. అప్పులు అనే వి ఫ్రీగా రావనే వాస్తవాన్ని పాలకులు గుర్తిం చాలని చురకలు అంటించారు. ప్రభుత్వ ఆస్తుల ను తాకట్టు పెట్టి మరీ అప్పులు తీసుకొస్తున్నారు. పరిధికి మించి అప్పులు చేస్తే.. అప్పులు కూడా పుట్టని స్థితికి వస్తారని వివరాలు 2లో

# హిమాచల్ నుంచి విద్యుత్ కొనుగోళ్లు

- సీఎం సుఖ్విందర్ సమక్షంలో ఎంవోయూ
- నిరంతరంగా విద్యుత్ లభ్యతే కారణమన్న భట్టి




# ఆఫ్‌షోర్ మైనింగ్ అనుమతులు వద్దు

●ప్రధాని మోడీకి రాహుల్ లేఖ



**న్యూఢిల్లీ,మార్చి29(తెలుగు వెలుగు):** ఆఫ్‌షోర్ మైనింగ్ అనుమతిపై లోక సభా ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ లీడర్ రాహుల్‌గాంధీ ప్రధాని మోదీకి లేఖ రాశారు. కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ దీవుల తీరం వెంబడి ఆఫ్‌షోర్ మైనింగ్‌కు అనుమతి ఇవ్వాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు వివరాలు 2లో





తెలుగు వెలుగు దినపత్రిక రెండవ వార్షికోత్సవ సందర్భంగా మా పాఠకులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు మా రిపోర్టర్లకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు
తెలుగు వెలుగు యాజమాన్యం
రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు పాఠకులకు మా రిపోర్టర్లకు తెలుగు వెలుగు రెండవ వార్షికోత్సవ శుభాకాంక్షలు


# సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం

☛దేశంలో తెలంగాణలో మాత్రమే పంపిణీ
☛సన్నబియ్యంతో అదనంగా 2800 కోట్ల భారం
☛నేడు సిఎం రేవంత్ చేతుల మీదుగా ప్రారంభం
☛పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**సూర్యాపేట,మార్చి29(తెలుగు వెలుగు):**సన్నబియ్యం పంపిణీ రాష్ట్ర చరిత్రలో నిలిచి పోయే కార్యక్రమమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఉగాది రోజున ఇది ప్రారంభం కానుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మొత్తం కేబినెట్, ఎంపీలు హాజరు కాబోతున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాలని చెప్పారు. శనివారం మెల్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, మండలాల వివరాలు 2లో



# బీసీ రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ రివర్స్‌గేర్

**హైదరాబాద్,మార్చి29(తెలుగు వెలుగు):** బీసీలకు 42శాతం రిజర్వేషన్ల బిల్లుపై తెలంగాణ బీజేపీ రివర్స్ గేర్ వేసింది. అయితే ఈ బిల్లు ఇప్పటికే శాసన సభలోను, శాసన మండలిలో ఆమోదం పొందింది. ఇప్పటి దాకా విద్య ఉద్యోగ, రాజకీయ అవకాశాల్లో బీసీలకు అమల్లో ఉన్న 29 శాతం రిజర్వేషన్లను 42 శాతానికి రిజర్వేషన్ల పెంచుతూ రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. దీని కోసం రాష్ట్రవ్యాప్తంగా కుల గణన నిర్వహించింది. ఈ గణనలో 56.36 శాతం బీసీలు రాష్ట్రంలో ఉన్నట్లు తేలింది. ఈ మేరకు వివరాలు 2లో

# రెండురోజుల్లో రైతు భరోసా నిధులు జమ

**ఖమ్మం,మార్చి29(తెలుగు వెలుగు):** మరో రెండు రోజుల్లో రైతు భరోసా నిధులు 90 శాతం మంది రైతుల ఖాతాల్లో జమ అవుతాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పారు. శనివారం మంత్రి ఖమ్మంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపల వ్యవసాయ భూములు పరిశీలించడం జరుగుతుందని, అవి మినహా మిగతా వ్యవసాయ భూములకు రైతుబంధు నిధులు మరో రెండు రోజుల్లో జమ అవుతాయని చెప్పారు. ఉగాది రోజున ఖమ్మం జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు- మంత్రి చెప్పారు. కొత్తగూడెం పట్టణంలో ఎయిర్ పోర్టు నిర్మించాలని కేంద్రమంత్రిని కలిసి కోరటం జరిగిందని, ఈ ప్రాంతంలో ఎయిర్ పోర్టు ఏర్పాటు- చేస్తే దక్షిణ అయోధ్య గా భాసిల్లుతున్న భద్రాచలం దివ్య క్షేత్రం మరింత ప్రాచుర్యం పెరుగుతుందన్నారు. ఖమ్మం, వరంగల్, హైదరాబాద్, ఆదిలాబాద్ మీదుగా జాతీయ రహదారుల నిర్మాణం వేగంగా జరుగుతోందన్నారు. యాదాద్రి భద్రాద్రి జాతీయ రహదారి వల్ల గోదావరి పరివాహక ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు.




ముమ్మరంగా కొనసాగుతున్న ఎస్ఎల్‌బీసీలో గాలింపు చర్యలు

# బీసీ రిజర్వేషన్‌పై బీజేపీ చిత్తశుద్ధిని చాటుకోవాలి

☛నాడు బీసీలకు బీఆర్ఎస్ పెద్దపీట.. పలు ఉన్నత స్థానాలు
☛మోసం చేస్తే గుణపాఠం తప్పదు : కవిత



**హైదరాబాద్,మార్చి29(తెలుగు వెలుగు):** బీసీల రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ పార్టీ చిత్తశుద్ధిని చాటుకోవాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కామారెడ్డిలో శనివారం బీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర చట్టసభలు ఆమోదించిన బీసీ బిల్లుల స్థితిపై ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరారు. ఈ బిల్లులను కేంద్రం ఆమోదించడంపై వివరాలు 2లో

## హైదరాబాద్‌లో లింక్ రోడ్ల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

రహదారుల నిర్మాణం, ప్రస్తుతం ఉన్న రహదారుల విస్తరణ విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పురపాలక, పట్టణభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిశోర్ తదితరులు పాల్గొన్నారు

## ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులకు వెసులుబాటు

**- 31న పనిచేయనున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు**

**హైదరాబాద్,మార్చి29(తెలుగు వెలుగు):** తెలంగాణలో మార్చి 31న రంజాన్ సెలవుగా ప్రకటించినప్పటికీ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేస్తాయని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఎల్‌ఆర్‌ఎస్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులోనే నేరుగా క్రమబద్ధీకరణ ఫీజును చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించింది. మార్చి 31లోగా ఫీజు చెల్లించిన వారికి ఈ రాయితీ వర్తిస్తుందని వెల్లడించింది.స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. లే అవుట్ల క్రమబద్ధీకరణ పథకం ఎల్‌ఆర్‌ఎస్ అమల్లో భాగంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత నాలుగేళ్లుగా పెండింగులో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే వీలు కల్పించింది. ఎల్‌ఆర్‌ఎస్ ఫీజులోనూ 25శాతం రాయితీ ఇవ్వనుంది. ఈ నెల30, 31 ఉగాది, రంజాన్ సెలవు దినాలు కావడంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేసేందుకు అవకాశం లేకుండా పోయింది. దీంతో ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు చెల్లింపునకు 31న కూడా అవకాశం కల్పించాలని ప్రజల నుంచి విజ్ఞప్తులు రావడంతో ప్రభుత్వం స్పందించింది. 31న బ్యాంకులు కూడా పనిచేయనున్న నేపథ్యంలో ఆ రోజు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేస్తాయని ప్రభుత్వం వెల్లడించింది. ఎల్‌ఆర్‌ఎస్ కోసం 25,67,107 మంది దరఖాస్తు చేసుకోగా.. మార్చి 28 వరకు 3,25,538 మంది ఫీజు చెల్లించినట్లు పురపాలక పేర్కొంది. ఈ క్రమంలోనే తాజాగా మరో 20,00,493 మందికి ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు చెల్లించాలని పురపాలక శాఖ లేఖలు రాసింది. దీంతో 31న రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేస్తాయని ప్రభుత్వం పేర్కొంది.

## ముమ్మరంగా కొనసాగుతున్న ఎస్‌ఎల్‌బీసీలో గాలింపు చర్యలు



**నాగర్‌కర్నూల్,మార్చి29(తెలుగు వెలుగు):**ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు రెస్క్యూ బృందాలు నిర్విరామంగా కృషిచేస్తున్నాయి. ప్రమాదం జరిగి 36 రోజులు గడుస్తున్నా.. ఇప్పటికీ ఇద్దరు ఇంజనీర్ల మృతదేహాలు మాత్రమే లభించాయి. మిగిలిన ఆరుగురి కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. రోజు మాదిరిగానే శనివారం ఉదయం సైతం ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్, సింగరేణి, ఆర్మీ, కేరళ పోలీస్ క్యాడవార్ డాగ్స్ వంటి రిస్క్యూ టీంలు సహాయ చర్యలు చేపట్టేందుకు సొరంగంలోకి వెళ్లాయి. ఇంత శ్రమిస్తున్న శ్రమకు తగిన ఫలితం దక్కడం లేదన్న ఆవేదనతో అధికారులు, రెస్క్యూ బృందాలు, కార్మికులు ఉన్నారు. సొరంగంలోకి ఉబికి వస్తున్న నీటి ఊటను నిలువరిస్తే తప్ప సహాయక చర్యలు ముందుకు సాగవనేది రెస్క్యూ బృందాలు చర్చించుకుంటున్నట్టు తెలుస్తుంది. ప్రత్యేక అధికారి శివశంకర్ ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ సలహాలు సూచనలు చేస్తూ అత్యాధునిక పరికరాలతో సహాయక చర్యలు చేపడుతున్నప్పటికీ టన్నెల్లో చిక్కుకున్న కార్మికులను బయటకు తేలేకపోతున్నారు. జీఎస్ఐ అధికారుల సూచనలకు అనుగుణంగా ప్రమాద ప్రదేశం నుంచి 30 మీటర్ల వరకు బారికేడింగ్ చేశారు. టెలిటెల్, బాక్స్ క్రీప్ స్ట్రక్చర్ లాంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరుపుతున్నా మృతదేహాలు బయటకు తీయలేకపోతున్నామనే నిరాశ రెస్క్యూ బృందాలో నెలకొంటుంది. ప్రమాద ప్రదేశం సమీపంలో మట్టి కింద ఉన్న లోకో ట్రైన్ క్యాబిన్లను తొలగించి లోకో ఇంజిన్‌ను బయటకు తీసేందుకు ప్రయత్నిస్తున్నారు. శనివారం ఆ పనులు పూర్తయే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో శ్రవణ్‌కుమార్‌ను విచారించిన అధికారులు

**హైదరాబాద్,మార్చి29(తెలుగు వెలుగు):** ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఐన్యూస్ ఎండీ శ్రవణ్‌కుమార్ మొన్నటి వరకు విదేశాల్లో ఉండి విచారణకు హాజరు కాలేదు. ఆయన ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవగా కోర్టు మంజూరు చేసింది. ఈక్రమంలో దేశానికి వచ్చిన ఆయనను పోలీసులు విచారించారు. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఇన్వెస్టిగేట్ చేస్తున్నారు. 2 గంటలుగా శ్రవణ్ రావును విచారించారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుతో శ్రవణ్ రావుకు ఉన్న సంబంధాలపై ఆరా తీసింది. ఎన్నికల సమయంలో కొందరు కీలక రాజకీయ నేతల ఫోన్లు ట్యాప్ చేయాలనే ఆదేశాలు ఎవరి ద్వారా వచ్చేవి అని శ్రవణ్‌ను పోలీసులు ప్రశ్నించినట్టుగా తెలిసింది. దుబ్బాక, మునుగోడు ఉప ఎన్నికల్లో భారీ మొత్తంలో నగదు స్వాధీనం వెనుక అప్పటి టాస్క్‌ఫోర్స్‌ను మీరు అప్రమత్తం చేశారా.. విదేశాల నుంచి ఫోన్ ట్యాపింగ్ చేసేందుకు సాంకేతిక పరికరాలు కొనుగోలు చేశారా.. ఆ ఆదేశాలు మీకు ఇచ్చింది.

## ఉచిత పథకాలతో రాష్ట్రాలు దివాలా...

(మొదటి పేజీ తరువాయి)

గుర్తుంచుకోవాలని ఘాటుగా హెచ్చరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూసి అప్పులు చేసే విధానం రావాలి. ఏపీ, తెల ంగాణ నేతలు పరిస్థితులు గమనించాలి. ప్రజ లకు ఉపయోగపడే ప్రాజెక్టులపై పాలకులు దృష్టి పెట్టాలి. భావితరాల గురించి ఆలోచిం చాలి. విద్య, వైద్యం తప్ప మరేదీ ఫ్రీగా ఇవ్వకూ డదు. మన భవిష్యత్తుకు మనమే ఓటు వేస్తున్నామనే విషయాన్ని ప్రజలు గమనించాలని వెంకయ్యనాయుడు అన్నారు.ఒకే దేశం ఒకే ఎన్నిక ప్రాముఖ్యత, సవాళ్ళు, ప్రభావం పై విజయవాడలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ న్యాయమూర్తి బి.శివశంకరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతు.. ఒక రాష్ట్రం అడ్డు అదుపు లేకుండా అప్పు తెస్తే తరువాత ప్రభుత్వాలు ఏమైపోవాలి.. అధికారంలోకి రాకముందు, వాగ్దానాల సమయంలో తెలీదు.. అధికారంలోకి వచ్చాక మొదటి తారీఖు జీతాలు ఇవ్వడానికి కుదరదు.. ప్రాజెక్టులు కట్టడానికి డబ్బులు ఉండాలి.. చదువు, వైద్యం మాత్రమే ఉచితం కావాలి.. అనవసరపు ఉచితాలు ఇస్తూ పోతే విద్య, వైద్యం ఉచితంగా ఇవ్వలేం చేపను పట్టుకోవడ నేర్పించు.. తెచ్చి నోట్లో పెట్టొద్దని వెంకయ్య నాయుడు సూచించారు. రాజకీయాలు విరమించి ప్రజాజీవనంలో మాత్రమే పాల్గొంటున్నా.. రాజ్యాంగంలో ఉన్నత పదవి నుంచి వచ్చాక రాజకీయాలు మాట్లాడకూడదు.. పదవీ విరమణ చేసాను కానీ పెదవి విరమణ చేయలేదని స్పష్టం చేశారు. రాజకీయంగా కనిపించని రాజకీయ అంశాలు మాట్లాడతాను.. ఒకే దేశం ఒకే ఎన్నిక అంశంపై అర్థవంతమైన చర్చ జరగాలి.. వ్యతిరేకించే వారు వ్యతిరేకించినా.. ప్రజలు అంటే దేశం ఒక నిర్ణయానికి రావాలి.. పార్లమెంటు ఉభయసభలకు, అసెంబ్లీల సభలకు ఒకేసారి ఎన్నికలు జరగాలని అన్నారు. 1952 మొదటి సార్వత్రిక ఎన్నికలు జరిగాయి.. ఆ తరువాత 1967 వరకూ ఒకేసారి దేశవ్యాప్తంగా ఎన్నికలు జరిగాయి.. అప్పుడు ఎన్నికలు నిర్వహించిన కాంగ్రెస్ ఇప్పుడు ఎందుకు కాదంటున్నారో వారే చెప్పాలని అన్నారు. ఏకకాలం ఎన్నికలు కొత్త ఏమీ కాదు.. ఈ ఎన్నికలు ఒకేసారి జరిగితే కేంద్రానికి లాభం ఉంటుందనే దానిలో పస ఎంతుందో వాళ్ళే చెప్పాలి.. స్థానిక పరిపాలన, జాతీయ పరిపాలన ఎవరు చేయగలరో అందరూ గమనిస్తున్నారు.. జమిలీ ఎన్నికలు నిర్వహిస్తే ప్రాంతీయ పార్టీలకు ఉపయోగం లేదనే వాదనలో పస లేదని కూడా అన్నారు.. ఒకేసారి ఎన్నికలు జరిగినపుడు అత్యధిక ఓటు శాతం నమోదైంది.. ఇందిరాగాంధీ తనకు నచ్చని రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేయడంతో ఎన్నికల సమయాలలో మార్పులొచ్చాయని గుర్తు చేశారు. 1982 లో ఎన్టీఅర్ రాజకీయ రంగ ప్రవేశం చేశారు.. రామారావు లాంటి గట్టి నాయకుడు ఉండటంతో 1982లో టిడిపి గెలిచిందన్నారు. మాజీ న్యాయమూర్తి శివశంకరరావు మాట్లాడుతూ.. ఐదేళ్ళకు ఒకసారి ఎన్నికలు వస్తే పెద్ద ఇబ్బంది లేదు.. పదే పదే మధ్యలో ఎన్నికలు వస్తే.. ఎన్నికల కోడ్ ద్వారా చాలా పనులు ఆగిపోతాయి.. చాలామంది సెక్యులర్ భావాలంటూ సమాంతర ఎన్నికలు వద్దంటారు.. ఏనుగు వెళుతుంటే కుక్కలు మొరగడం సహజమే.. సమాంతర ఎన్నికల వలన ఆర్థికంగా ఇబ్బందులు ఉండవు.. అడపాదడపా ఎన్నికలు జరిగితే ఎన్నికల కోడ్ పేరిట ఇబ్బందులు వస్తాయి.. సమాంతర ఎన్నికలను అందరూ స్వాగతించాలని అన్నారు.

# హిమాచల్ నుంచి విద్యుత్ కొనుగోళ్లు

- **సిఎం సుఖ్వీందర్ సమక్షంలో ఎంవోయూ**
- **నిరంతరంగా విద్యుత్ లభ్యతే కారణమన్న భట్టి**



**సిమ్లా,29(తెలుగు వెలుగు):** తెలంగాణలో వేగంగా పెరుగుతోన్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని అవసరమైన విద్యుత్ కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ మేరకు హిమాచల్‌తో ఒప్పందాన్ని చేసుకుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఛత్తీస్‌ఘడ్‌తో ఒప్పందం చేసుకోగా ఇప్పుడు హిమాచల్‌తో ప్రబుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది. తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ– 2025' ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్‌తో విద్యుత్ ఒప్పందం చేసుకోవడం జరిగిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ భద్రతను పెంచుకునే అంశంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర భాగస్వామ్యంతో ఆర్థికంగా మేలైనది, స్వచ్ఛమైన విద్యుత్‌ను పొందేందుకు ఈ ఒప్పందం గొప్ప ముందడుగన్నారు. శనివారం ఆయన హిమాచల్ రాజధాని సిమ్లాలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖుతో సమావేశమైన భట్టి.. విద్యుత్ ఒప్పందం కుదుర్చుకున్నారు.థర్మల్ పవర్‌తో పోల్చినప్పుడు జల విద్యుత్ వ్యయం తక్కువగా ఉంటుందని భట్టి అన్నారు. అంతేకాకుండా థర్మల్ పవర్ ఉత్పత్తి ఖర్చు ఏటా పెరుగుతూ ఉండగా.. హైడల్ విద్యుత్ ఉత్పత్తి ఖర్చు క్రమంగా తగ్గుతూ వస్తోందన్నారు. ఎక్కువ జీవనదులు ఉన్న రాష్ట్రం కావడంతో సంవత్సరంలో 9 నుంచి 10 నెలల పాటు నిరంతర హైడల్ పవర్ ఉత్పత్తికి అనువుగా ఉంటుందని అన్నారు. ఇక్కడ విద్యుత్ సరఫరా అధికంగా ఉండడమే ఒప్పందానికి కారణమన్నారు. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ ప్రజలకు తక్కువ ధరకు, పర్యావరణ హితమైన విద్యుత్‌ను అందించేందుకు అవకాశం ఉంటుంది. ఈ ప్రాజెక్టులను తెలంగాణ జెన్‌కో నామినేషన్ విధానంలో చేపడుతుందని భట్టి తెలిపారు. తెలంగాణలో నిరంతర విద్యుత్‌కు అంతరాయం లేకుండా అసవరమైన మేరకు కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ప్రజలపై భారం పడకుండా కూడా జాగ్రత్తలు తీసుకున్నామని డిప్యూటి సిఎం భట్టి అన్నారు.

## సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెల్లరేషన్ కార్డ్ దారులకు మూడు రంగుల కార్డ్... ఉన్నతులకు గ్రీన్ కార్డ్ అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. రాష్ట్రంలో 84శాతం జనాభాకు మేలు చేసే కార్యక్రమం చేపట్టబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉగాది రోజున ఆదివారం హుజూర్‌నగర్ వేదికగా ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి అర్హులందరికీ రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా మరో 30 లక్షల మందిని రేషన్‌కు అర్హులుగా గుర్తించబోతున్నట్లు వెల్లడించారు. పేదలకు త్వరలో ఉప్పు, పప్పు, చింతపండు వంటి సరకుల్ని కూడా రేషన్‌దుకాణాల ద్వారా అందిస్తామని చెప్పారు. దొడ్డుబియ్యం స్థానంలో సన్నబియ్యం పంపిణీ వల్ల రాష్ట్రంపై రూ.2,800 కోట్ల అదనపు భారం పడనుంది. ఆ భారాన్ని భరించాలని కేంద్రాన్ని కోరామని అన్నారు. దేశంలోనే పేదలకు సన్నబియ్యం అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలవబోతోందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో దాదాపు 84 శాతం మంది పేదలకు ఉచితంగా సన్నబియ్యం అందించబోతున్నామని చెప్పారు. ప్రతి లబ్ధిదారుకు 6 కిలోల బియ్యం ఇస్తాం. తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడైనా రేషన్ తీసుకోవచ్చని కూడా తెలిపారు.అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరుంటే కార్డులేక పోయినా రేషన్ తీసుకోవచ్చన్నారు. నా సుదీర్ఘ రాజకీయ అనుభవంలో ఇంత మంచి సంక్షేమ పథకాన్ని చూడలేదన్నారు. రేషన్‌కార్డుపై ప్రధాని ఫొటో గురించి ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకో లేదని అన్నారు. కొత్తగా జారీచేసే వాటితో కలిపి రాష్ట్రంలో రేషన్‌కార్డుల సంఖ్య కోటికి, లబ్ధిదారులు 3.10 కోట్ల మంది అవుతారని అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. సన్న బియ్యాన్ని రాష్ట్ర అవసరాలకే వాడతాం. ఎఫ్‌సీఐకి ఇవ్వం. దొడ్డు బియ్యం మాత్రమే ఇస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ రివర్స్‌గేర్

(మొదటి పేజీ తరువాయి)

బీసీలకు 42శాంత రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టినపుడు బీజేపీ ఎమ్మెల్యేలు మద్దతు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ఆమోదించదని కొన్ని పార్టీలు ప్రచారం చేస్తున్నాయని.. అది తప్పుడు ప్రచారమని అసెంబ్లీలో బీసీ రిజర్వషన్ల బిల్లుపై చర్చ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్పష్టం చేశారు. అసెంబ్లీలో బీసీ బిల్లుకు మద్దతు తెలిపిన తెలంగాణ బీజేపీ నేతలు ఇప్పుడు మాట మారుస్తున్నారు. రాష్ట్ర బీజేపీ వైఖరి మార్చుకోవడం వెనక అమిత్ షా ఎఫెక్ట్ ఉందని ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులతో ఢిల్లీ వెళ్లిన రాష్ట్ర బీజేపీ నేతలు కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిశారు. ఆ సమావేశంలో బీజేపీ కేంద్ర పార్టీ విధానానికి వ్యతిరేకంగా బీసీ బిల్లుకు ఎలా మద్దతు ప్రకటించారని అమిత్ షా ప్రశ్నించారని సమాచారం..తెలంగాణ బీజేపీ నేతలపై షా ఎఫెక్ట్ పడటంతో ముస్లింలను బీసీల్లో కలిపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లు రూపొందించడం తప్పని తెలంగాణ బీజేపీ నేతలు అభ్యంతరం తెలుపుతున్నారు. మొత్తానికి బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో సంపూర్ణ మద్దతు తెలిపిన తెలంగాణ బీజేపీ అమిత్ షా ఎఫెక్ట్‌తో ఇప్పుడు ఇరకాటంలో పడినట్లు కనిపిస్తోంది.



## ఆఫ్‌షోర్ మైనింగ్ అనుమతులు వద్దు

(మొదటి పేజీ తరువాయి)

– లేఖలో పేర్కొన్నారు. కేంద్రం నిర్ణయంతో లక్షలాది మంది మత్స్యకారుల జీవనోపాధి, జీవన విధానంపై ప్రభావం చూపుతుందని రాహుల్ అన్నారు. పర్యావరణ ప్రభావాన్ని అంచనా వేయకుండా ఆఫ్‌షోర్ మైనింగ్‌కు టెండర్లు వేసిన తీరుపై తీర ప్రాంతాల్లోని మత్స్యకారులు తీవ్ర నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం మత్స్యకారుల ఉపాధిని దెబ్బకొట్టడమే అన్నారు. ఆఫ్ షోర్ మైనింగ్ వల్ల సముద్ర జీవులకు ముప్పు వాటిల్లుతుందన్నారు. పగడపు దిబ్బలకు తీవ్రనష్టం, చేపల నిల్వ కూడా తగ్గుదల వంటి ప్రతికూల ప్రభావాలు ఎదుర్కొవాల్సిఉంటు–ందని అధ్యయనాలు చెబుతున్నాయన్నారు రాహుల్. ఈ క్రమంలో 13 ఆఫ్ షోర్ బ్లాకులకు లైసెన్స్ మంజూరుకు గనుల శాఖ టెండర్లు పిలవడం ఏకపక్ష చర్య అని రాహుల్ అన్నారు. దీనిపై మత్స్యకారులనుంచి ఆందోళనలు, నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. 13 బ్లాక్‌లలో కొల్లాం తీరంలో మైనింగ్ నిర్మాణ ఇసుక కోసం మూడు బ్లాక్‌లు చేపల పెంపకం, ఆవాసాలు ఉన్నాయి. గ్రేట్ నికోబార్ దీవుల తీరంలో పాలీమెటాలిక్ నోడ్యూల్స్ కోసం మూడు బ్లాక్‌లు సముద్ర జీవవైవిధ్య హాట్‌స్పాట్ లుగా ఉన్నాయి. ఆ ప్రాంత ప్రజలతో ఎలాంటి సంప్రదింపులు లేకుండానే తీరప్రాంత సమాజంపై దీర్ఘకాలిక సామాజిక ,ఆర్థిక ప్రభావాన్ని అంచనా వేయకుండానే –టె–ండర్లు పిలిచారు. దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు లోక్ సభా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ.

## బీసీ రిజర్వేషన్‌పై బీజేపీ చిత్తశుద్ధిని చాటుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సమాధానం చెప్పాలని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా 52 శాతం అని తేలిందని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. కాంగ్రెస్ చేసిన కుల సర్వే ద్వారా బీసీల జనాభా తగ్గించి.. ఓసీల జనాభాను పెంచారని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. గ్రామాల వారీగా కులాల వారీగా ప్రభుత్వం జనాభా లెక్కలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. ఎంబీసీ కులాలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని అన్నారు. ఇంత వరకు ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఎందుకు ఏర్పాటు చేయలేదని నిలదీశారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో కేవలం రాజకీయ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని తెలిపారు. కానీ తమ పోరాటం వల్ల విద్యా, ఉద్యోగ రంగాల్లో కూడా ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ చట్టాలు చేసిందని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పార్టీ హయాంలో బీసీలకు లక్షా 55 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. కులవృత్తులను బలోపేతం చేస్తుంటే కొంత మంది ఎగతాళి చేశారని అన్నారు. కానీ గత 15 నెలలుగా కులవృత్తులు ఏ విధంగా కుదేలయ్యాయో చూస్తున్నామని చెప్పారు. బీసీ నాయకత్వం బలపడడానికి ఐదుగురిని రాజ్యసభకు, 8 మందికి ఎమ్మెల్సీ,58 మందికి కార్పొరేషన్ చైర్మన్ల పదవిని ఇచ్చామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీ బీసీలకు పెద్దపీట వేసిందని ఉద్ఘాటించారు. ఉస్మానియా యూనివర్సిటీ వీసీ పదవి ఎప్పుడూ బీసీలకు దక్కలేదని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. మొట్టమొదటి సారిగా రవీందర్ యాదవ్‌ను కేసీఆర్ వీసీగా నియమించారని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. అడ్వొకేట్ జనరల్‌గా బీసీ బిడ్డ అయిన ప్రసాద్‌ను నియమించిన ఘనత కేసీఆర్‌దని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం డబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చిందని.. దాంతో తెలంగాణలో రిజర్వేషన్లు 54 శాతం అమలవుతున్నాయని అన్నారు.

## అర్ధరాత్రి వరకు మెట్రో సర్వీసులు

**హైదరాబాద్,మార్చి29(తెలుగు వెలుగు):** మెట్రో రైలు ప్రయాణ వేళలు మారాయి. రాత్రి11.45గంటల వరకు రైళ్లు నడపాలని నిర్ణియంచారు. ఈ మేరకు ప్రయాణికులకు మెట్రో ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి శుభవార్త అందించారు. ఇప్పటివరకూ మెట్రో నడిచే సమయాన్ని పొడిగిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రస్తుతం ఆఖరి రైలు రాత్రి 11 గంటల వరకే అందుబాటులో ఉంటుందనే విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ సమయాన్ని రాత్రి 11.45 గంటల వరకూ పొడిగిస్తున్నట్లు– ఎన్‌వీఎస్ రెడ్డి ప్రకటించారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఈ సేవలు అందుబాటులో ఉండనున్నట్లు వెల్లడించారు. అయితే ప్రతి సోమవారం నుంచి శుక్రవారం వరకే ఈ సమయ వేళలు అమలులో ఉండనున్నాయి. అంతేకాక ప్రస్తుతం విద్యార్థులకు ఇస్తున్న సూపర్ సేవర్ హాలిడే ఆఫర్ మార్చి 31తో ముగియనుంది. ఈ నేపథ్యంలో విద్యార్థులు 20 ట్రిప్పుల డబ్బులతో 30 ట్రిప్పులు వెళ్లే ఆఫర్‌ను మరో ఏడాది పొడిగించారు.

## ఘనంగా శ్రీ గుండు మల్లన్న స్వామి శోభాయాత్ర





**గొల్లపల్లి (తెలుగు వెలుగు ):** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం తిరుమలాపూర్ పిడి గ్రామంలో స్వయంభు శ్రీ గుండు మల్లన్న స్వామి వారి శోభాయాత్ర ఒగ్గు కళాకారులచే నృత్యాలతో అంగరంగ వైభవంగా జరిగింది ఇట్టి శోభయాత్రకు గ్రామ ప్రజలు ఆలయ కమిటీ సభ్యులు యువతి యువకులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

## హలో గౌడ్ అన్న చలో ఢిల్లీ





జై గౌడ్ ఉద్యమం ఆధ్వర్యంలో ... తెలంగాణ విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆత్మ బలిదాన దినోత్సవం. ఢిల్లీ వేదికగా 2.4.2025 బుధవారం రోజున. ఇండియా కాన్స్టిట్యూషన్ క్లబ్ రఫీ మార్గ్ న్యూఢిల్లీ.. 1. జరిగే కార్యక్రమానికి రాజ్య సభ సభ్యుడు సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది కే టి ఎస్ తులసి జైస్వాల్‌ని ఆహ్వానించిన జై గౌడ్ ఉద్యమనాయకులు

## ముస్లింలకు రంజాన్ తోఫా, చీరల పంపిణీ







పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని, MDR ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా మరియు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ , పటాన్‌చెరు లయన్స్ క్లబ్ ఫౌండర్ జైపాల్ ముదిరాజ్ గారు పాల్గొని, MDR ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాదిరి ప్రిథ్వీరాజ్ గారు మాట్లాడుతూ, “రంజాన్ అనేది త్యాగం, భక్తి, సహనానికి ప్రతీక. ఈ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులకు మా వంతు సహాయం అందించేందుకు గత ఎనిమిది సంవత్సరాలుగా నిర్వహిస్తున్నాము అని పృథ్వీరాజ్ గారు తెలిపారు. MDR ఫౌండేషన్ ఎల్లప్పుడూ ప్రజల సేవలో ఉంటుంది అని తెలిపారు. అదేవిధంగా మీ మద్దతుతో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను అని పేర్కొన్నారు. ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు. ఈ పవిత్ర మాసం మీకు శాంతి, ఆనందం, ఆరోగ్యాన్ని అందించాలి అని పృథ్వీరాజ్ గారు కోరారు.

## నూతనంగా ఎన్నికైన చేర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులను సన్మానించిన సీపీఎం నాయకులు





**తెలుగు-వెలుగు ప్రతినిధి:చేర్యాల:** ఇటీవల చేర్యాల కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన ఆరేళ్ల విరమల్లయ్య, తాటికొండ ప్రణిత్ గార్లను సీపీఎం నాయకులు కలిసి శాలువ కప్పి అభినందనలు తెలియజేశారు, అనంతరం వారు మాట్లాడుతు చేర్యాల కోర్టు అభివృదికి, పెద ప్రజలకు,బాధితులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని వారు కోరారు, ఈ సందర్బంగా అభినందనలు తెలిపిన వారిలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ళబండి శశిధర్, శేట్టిపల్లి సత్తి రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో,బద్దిపడిగే క్రిష్ణరెడ్డి,అలెటి యాదగిరి, దాసరి ప్రశాంత్, చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్, కొమురవెల్లి మండల కార్యదర్శి తాడూరు రవీందర్, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ళబండి నాగరాజు, తదితులు పాల్గొన్నారు.

## ఉద్యోగి ఉద్యోగ జీవితంలో పదవి విరమణ అనేది సహజం..

● సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖకు అంధించిన సేవలు మారువలేనివి..









**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** పదవి విరమణ పొందుతున్న ఎస్ఐ జి.రాములు, ఎస్ఐ ఖుర్షీద్ అలీ మరియు ఎఆర్.ఎస్ఐ సంజీవయ్య లకు ఘనంగా వీడ్కోలు పలికిన అదనపు ఎస్పీ శ్రీ. ఎ.సంజీవ రావ్ ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. (1) గొల్ల రాములు, సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, 1983 లో జిల్లా పోలీసు శాఖలో పోలీస్ కానిస్టేబుల్ గా నియామకమై గడిచిన 42 సంవత్సరాలుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్ లలో సాధారణ విధులతో పాటు క్రైమ్ విధులను మరియు నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో విధులు నిర్వహించడం జరిగింది. తనకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ సర్వీస్ మొత్తంలో ఏ చిన్న రిమార్క్ లేకుండా అంచలంచాలుగా పదోన్నతులు పొందుతూ.. సబ్-ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందారని అన్నారు. (2) ఖుర్షీద్ అలీ సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, 1989 లో జిల్లా పోలీసు శాఖలో పోలీస్ కానిస్టేబుల్ గా నియామకమై గడిచిన 35 సంవత్సరాలుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్ లలో స్టేషన్ రైటర్ గా మరియు సాధారణ విధులను, మరియు నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో విధులు నిర్వహించడం జరిగింది. తనకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ, సర్వీస్ మొత్తంలో ఏ చిన్న రిమార్క్ లేకుండా అంచలంచాలుగా పదోన్నతులు పొందుతూ.. సబ్-ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందారని అన్నారు. (3) సంజీవయ్య, ఎఆర్.ఎస్ఐ, 1989 లో జిల్లా పోలీసు శాఖలో ఎఆర్ పోలీస్ కానిస్టేబుల్ గా నియామకమై గడిచిన 35 సంవత్సరాలుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో సాయుధ దళంలో సాధారణ విధులతో పాటు విఐపి పర్సనల్ సెక్యూరిటీ అధికారిగా పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ నందు ఇన్స్ట్రక్టర్ గా మరియు గ్రేహౌండ్స్ నందు, నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో విధులు నిర్వహించడం జరిగింది. తనకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ.. అధికారుల మన్ననలు పొంది, సంజీవయ్య ఉత్తమ సేవలకు గాను రాష్ట్ర స్థాయిలో సేవ పతకాలను సైతం అందుకున్నాడు. సర్వీస్ మొత్తంలో ఏ చిన్న రిమార్క్ లేకుండా అంచలంచాలుగా పదోన్నతులు పొందుతూ.. ఎఆర్.ఎస్ఐ గా పదోన్నతి పొందారని అన్నారు. వారు పోలీసు శాఖకు అందించిన సేవలు మారువలేనివని వారి సేవలను కొనియాడారు. రిటైర్మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి రావలసిన అన్నిరకాల రిటైర్మెంట్ బెన్ఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూస్తామన్నారు. రిటైర్మెంట్ అనంతరం కూడా ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, మిగిలిన శేష జీవితం అతని కుటుంబంతో సంతోషంగా గడపాలని కోరుకుంటున్నాను అన్నారు. పోలీస్ శాఖ తరపున అతనికి, అతని కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ, సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ. కళ్యాణి, ఎఆర్. డియస్పీ నరేందర్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఆర్.ఐ. రామరావ్ మరియు రిటైర్డ్ అవుతున్న అధికారుల కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## రామకృష్ణ సమితి ప్రధాన కార్యదర్శికి ఉగాది పురస్కారం



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** శ్రీ రామకృష్ణ సేవా సమితి ప్రధాన కార్యదర్శిగా సమాజానికి విశిష్ట సేవలు అందిస్తున్న నల్లమిల్లి సుబ్బారెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పురస్కారం ప్రకటించింది. ఈ సందర్భంగా రామకృష్ణ మిషన్ సభ్యులు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ అనపర్తి శ్రీ రామకృష్ణ సేవా సమితి గత 23 ఏళ్లుగా వివేకానంద భావజాలాన్ని యువత,విద్యార్థులకు అందిస్తూ వారిలో చైతన్యాన్ని జాగృత పరుస్తుందని చెప్పారు. వ్యక్తిత్వ వికాస సదస్సులు, టాలెంటు టెస్టులు, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ వివిధ రంగాల ద్వారా సమాజానికి సేవలందిస్తున్న స్ఫూర్తి ప్రదాతలను వివేకానంద పురస్కారాలతో సత్కరిస్తూ సమాజ అవసరాలకు తగినట్లుగా వివిధ సందర్భాల్లో సమితి తన పరిధిలో ఆర్థిక చేయూత అందిస్తుందని దుర్గా ప్రసాద్ చెప్పారు.ఏపి రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించే శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకల్లో ఆంధ్ర రాష్ట్ర ఉగాది పురస్కారాన్ని సుబ్బారెడ్డి స్వీకరిస్తారని దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఉగాది పురస్కారం అందుకోనున్న నల్లమిల్లి సుబ్బారెడ్డి మాట్లాడుతూ సమితి సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పురస్కారం ప్రకటించడం ఆనందంగా ఉందని అంతేకాక ఈ పురస్కారం మరింత బాధ్యతను పెంచిందని సుబ్బారెడ్డి అన్నారు.

## పౌర హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత..: తహశీల్దార్ శ్రీనివాస్



**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్ మార్చి 29:** సమాజంలో కుల వివక్షను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని పెద్ద శంకరంపేట తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు.మండలంలోని బురుగుపల్లి గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పౌర హక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని,సమాజంలో కుల వివక్షను రూపుమాపేందుకు ప్రతొక్కరూ కృషిచేయాలని ఆయన ప్రజలను కోరారు.ఎస్ ఐ శంకర్ మాట్లాడుతూ..సమాజంలో ఎవరి హక్కులకూ భంగం కల్గించొద్దన్నారు.పౌర హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కుల వివక్ష, అంటరానితనాన్ని నిర్మూలించాలని, అన్ని కులాలు, వర్గాల వారు సోదరభావంతో మెలగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది,పోలీస్ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శి, దళిత సంఘాల నాయకులు ప్రభు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపూర్( కే) పాఠశాలలో ఘనంగా ఉగాది వేడుకలు





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేట మండలంలోని నిజాంపూర్( కే) ప్రాథమిక పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నవనీత సునీత మరియు విద్యార్థులు కలిసి తెలుగు నూతన సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి పాఠశాలకు వచ్చారు. పాఠశాలను మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు. ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కలిసి షడ్రుచులతో ఉగాది పచ్చడిని తయారు చేశారు.ఇందులో తీపి కోసం బెల్లం,ఒగరు కోసం లేత మామిడి పిందెలు,పులుపు కోసం చింతపండు,రుచి కోసం ఉప్పు ,చేదు కోసం లేత వేప పువ్వులు,కారం కోసం పచ్చిమిరపకాయలు వేశారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు కుటుంబ సభ్యులు లాగా కలసి అందరూ ఉగాది పచ్చడిని స్వీకరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు నవనీత సునీత విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ ఉగాది పండుగను ఎప్పుడు, ఎందుకు,ఎలా చేసుకుంటారో విద్యార్థులకు వివరించారు. ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ మాట్లాడుతూ వసంత రుతువు ప్రారంభంలో వచ్చే తెలుగు ప్రజల పండుగే ఉగాది పండుగ అన్నారు. సిసిరంలో ఆకులు రాలిపోయి మోడుగా మారిన చెట్లన్ని ఇప్పుడు కొత్త చిగుళ్ళు తొడిగి పచ్చగా మారి ప్రకృతి కాంతివంతముగా ఉంటుందని అన్నారు. ఉగాది పచ్చడి గురించి వివరిస్తూ జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలను సమానంగా స్వీకరించగల శక్తిని సాధించడమే ఉగాది పచ్చడిలో దాగివున్న అర్థం అని అన్నారు.ఈ తెలుగు విశ్వా వసు నూతన సంవత్సరములో విద్యార్థులకు ప్రజలందరికీ మేలు జరగాలని అన్నారు.అనంతరం విద్యార్థులచే పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ ఉపాధ్యాయులు నవనీత,సునీత మరియు సుగుణమ్మ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జిల్లాలో శంకర్ దాదా ఎంబిబిఎస్ గా ట్రీట్మెంట్ చేస్తున్న డాక్టర్స్. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సబిత ఆనంద్ హాస్పిటల్, రాజకీయ పలుకుబలి ఉపయోగించుకొని, గతంలో చాలా సంపాదించుకున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి విషం తెలుసుకుని కుటుంబ సభ్యులు. అర్ధరాత్రి ఆందోళన



**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి మార్చ్ : 29 బంట్వారం:** వికారాబాద్ సబితా ఆనంద్ ఆసుపత్రి లో పది రోజుల క్రితం పూడూర్ మండలంకు చెందిన దివ్యవాణి కాన్పు కోసం కుటుంబ సభ్యులు తీసుకొచ్చారు. మార్చి 20 అక్కడ డాక్టర్ ఆపరేషన్ చేసి ప్రసవం చేశారు. ఆడ బిడ్డ జన్మిచంగా ఆ మహిళా కి బీపీ పెరిగడంతో హైదరాబాద్ లోని రెంబో హాస్పిటల్ కి పప్పించారు. రెంబో హాస్పిటల్ ఆసుపత్రిలో చికిత్స చేసుకొని ఇంటికి వచ్చారు. దివ్యవాణి మార్చి 28 నాడు రాత్రి ఆరోగ్య సహకరిచక పోవడంతో వారి భర్త రావేందర్ సబితా ఆనంద్ హాస్పిటల్ కి తీసుకొని రాగా అక్కడ వారు ఈషా హాస్పిటల్ కి వెళ్లాలని అక్కడ అన్ని సదుపాయలు ఉంటాయని తెలిపి పంపించారు. ఈషా హాస్పిటల్ కి వెళ్ళగా అక్కడ డాక్టర్ మహిళా అప్పటికి మృతి చెందినట్లు నిర్ధారించారు. అక్కడి నుండి శవంతో కుటుంబ సభ్యులు సబితానంద్ హాస్పిటల్ కి తీసుకోస్తుండగా ఎన్టీఆర్ చౌరస్తాలో పోలీస్ లు వారిని అడ్డుకున్నారు. దీంతో అర్ధరాత్రి అక్కడ ఉధృత వాతావరణం నెలకొంది. పోలీసులకు కుటుంబ సభ్యులకు మధ్య వాగ్వివాదం జరుగగా చివరకు కవిత ఆనంద్ ఆస్పత్రికి మృతదేహాన్ని తీసుకొచ్చి ఆందోళన చేపట్టారు. డాక్టర్ల నిర్లక్ష్యంతోనే ఒక ప్రాణం పోయిందని మండిపడినముతో పోలీసులు గొడవ కాకుండా సర్ది చెప్పే ప్రయత్నం చేశారు తమ నిర్ణయం కావాలంటే డిమాండ్ చేయడంతో ఆస్పత్రి వర్గాలు కొంత సహాయం అందజేసినట్టుగా తెలిసింది.



# "ఎమ్మెల్యే" ఉత్సవ విగ్రహం కాదు..!

**● ప్రజలు మనల్ని నమ్మి అసెంబ్లీకి పంపించారు.. ● సమస్యలపై స్పందిస్తేనే నియోజకవర్గానికి అభివృద్ధి ● షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ● అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ముగిసిన తరువాత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభిప్రాయం ● షాద్ నగర్‌కు సాగునీటి కష్టాలు తీర్చే కేపీ లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కు ఆమోదం సంతోషకరం ● పశు గణాభివృద్ధి కేంద్రానికి 21 కోట్లు మంజూరు పట్ల ఆనందం ● ఎస్సీ వర్గీకరణ, బిసి బిల్లులను ఆమోదించడం పట్ల సంతృప్తి ● లంబాడీల గోర్ బోలి భాషకు రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్లో చేర్చాలని ఆమోదం పట్ల హర్షం ● ప్రతిపక్షాలను సమర్ధవంతంగా కట్టడి చేశాం..**





**షాద్ నగర్:** ప్రజలు ఎంతో నమ్మకంతో ఓట్లేసి ఎమ్మెల్యేగా గెలిపించి శాసనసభకు పంపిస్తే.. బాధ్యత గల ఎమ్మెల్యే ఉత్సవ విగ్రహం కాకుకూడదని సమస్యలపై ప్రతినిత్యం స్పందించాలన్నదే తన అభిమాతమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిసిన తరువాత ఎమ్మెల్యే వీలపల్లి శంకర్ నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల్లో తల మునకలైపోయారు. ఈ సందర్భంగా అసెంబ్లీ సమావేశాల సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు తదితర అంశాలను సభలో ప్రస్తావించడం, అదేవిధంగా శాసనసభ జరిగిన తీరు తదితర విషయాలపై మీడియా ప్రశ్నలు సంధించగా ఆయన సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా పలు అంశాలను ఆయన ప్రస్తావించారు. మొత్తం 11 రోజుల పాటు శాసన సభ సమావేశాలు సాగాయనీ, మొత్తం 97 గంటల 32 నిమిషాల పాటు శాసన సభ కొనసాగిందనీ ఈ 11 రోజుల్లో 12 బిల్లులను ప్రవేశ పెట్టి అసెంబ్లీ ఆమోదం తెలిపిందనీ ఇది సభ్యుడిగా తనకు ఎంతో సంతృప్తి ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు.

**షాద్ నగర్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడమే కర్తవ్యం** షాద్ నగర్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడమే తన ప్రథమ కర్తవ్యమని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రాజెక్టుల అంశం ప్రస్తావనకు వచ్చిన సందర్భంగా ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో నియోజకవర్గంలోని కేపీ లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణానికి కూడా నిధులు కేటాయిస్తూ ఆమోదం తెలపడంతో ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ప్రభుత్వం ఈ ప్రాంతంపై చూపిస్తున్న శ్రద్ధ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కల కృషి అనిర్వచనీయమని పేర్కొన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల నిర్మాణంలో ఆరు లిఫ్టులలో చివరిది ఆరవది అయిన కేపీ లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం గత పది సంవత్సరాలలో ఇక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మార్చారని గత ప్రభుత్వ తీరుని దుయ్యబట్టారు. గతంలో ప్రతిపక్షంగా ఉన్న సమయంలో అనేక సందర్భాల్లో ఈ నిర్లక్ష్యంపై కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆనాడు నిలదీశామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తప్పకుండా లక్ష్మీదేవి పల్లిని ప్రారంభిస్తామని నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని ఆనాడే భట్టి విక్రమార్క, యుద్ధనౌక గద్దర్ ప్రకటించారని, అనుకున్న విధంగానే ఎంతో చిత్తశుద్ధితో ప్రభుత్వం లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం కోసం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం గొప్ప విషయం అన్నారు. నియోజకవర్గానికి సాగు అందించడం తన లక్ష్యమని అది త్వరలోనే నెరబరబోపోతుందని, అదేవిధంగా భూసేకరణ కోసం కూడా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానంతో భవిష్యత్తు తరాలకు మంచి చేయాలని సంకల్పంతో అనేక విషయాల్లో ఆలోచనలు చేస్తుందని తెలిపారు. గోదావరి ద్వారా ప్రాణహిత చేవెళ్ల తుమ్మిడి హేట్టి ద్వారా నూతన ప్రణాళిక కూడా ప్రభుత్వం మరో రెండవ ఆలోచన కూడా చేస్తుందని, తద్వారా కృష్ణా జిల్లాలో అనుసంధానం చేయాలని మరో ఆలోచన ఉన్నట్లు సూచనప్రాయంగా తెలిపారు.

**పశుగణాభివృద్ధి కోసం రూ. 21 కోట్లు** గత ప్రభుత్వం ఫరుక్ నగర్ మండలం కంసాన్పల్లి గ్రామంలో చేపట్టిన పశు వీర్య గణభివృద్ధి కేంద్రం పై నిర్లక్ష్యం చేయడంతో ఈ కేంద్రం అమల్లోకి రాలేదని దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పలు సందర్భాల్లో ప్రస్తావించడం జరిగిందని అదేవిధంగా అసెంబ్లీలో కూడా ప్రస్తావించడంతో ప్రభుత్వం 21 కోట్ల రూపాయలను మంజూరు చేసి ఈ కేంద్రాన్ని అమల్లోకి తీసుకువచ్చేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలిపారు. దీనివల్ల రైతన్న గారికి రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. అదేవిధంగా విజయ డైరీ పట్ల గత ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై కూడా ప్రస్తావించామని, పాడి రైతులకు ప్రయోజనం చేకూరేలా అసెంబ్లీలో చర్చించడం జరిగిందని తెలిపారు. అలాగే పెండింగ్ లో ఉన్న ఆర్ఓబి అంశంపై ప్రస్తావించడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేసే విధంగా సాంకేతిక లోపాలతో పెండింగ్లో ఉన్న రుణమాఫీ వ్యవహారాన్ని పూర్తి చేయాలని సూచన అసెంబ్లీలో చేసినట్లు తెలిపారు.

**సుదీర్ఘ కాల సమస్యలకు పరిష్కారం** రాష్ట్రవ్యాప్తంగా సుదీర్ఘకాలంగా సమస్యలు ఏర్పడిన అనేక చారిత్రాత్మక అంశాలను ప్రభుత్వం ఈ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పరిగణలోకి తీసుకొని వాటికి దశాదిశా చూపడం ఒక శాసన సభ్యుడిగా తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని ఎమ్మెల్యే శంకర్ వివరించారు. ముఖ్యంగా మాదిగల ఆత్మగౌరవ ప్రతీక ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ అంశాన్ని శాసనసభలో బిల్లు పెట్టి ఆమోదింప చేయడం చారిత్రాత్మకమని గుర్తు చేశారు. అదేవిధంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రేవంత్ రెడ్డి సర్కార్ రచించిన ప్రణాళికలో భాగంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే విధంగా అసెంబ్లీ ఆమోదించడం మరువలేని అంశమని అన్నారు. అలాగే లంబాడీల గోర్ బోలి భాషకు రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్ లో చేర్చే విధంగా శాసనసభ ఆమోదించడం కూడా ఎంతో గొప్ప విషయమని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. చరిత్రలో నిలిచిపోయే అంశాలను ఈ శాసనసభ ఆమోదించిందని ఆనందం వ్యక్తం చేశారు.

**ప్రతిపక్షాలవి పసలేని ఆరోపణలు** గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గ అభివృద్ధి విషయాల్లో తీవ్ర నిర్లక్ష్యం వహించారని గుర్తు చేశారు. ఎమ్మెల్యేలు అంటే ఉత్సవ విగ్రహాలుగా కెసిఆర్ ప్రభుత్వం భావించిందని, కానీ ఈ ప్రభుత్వాల్లో ఎమ్మెల్యేలు ఉత్సవ విగ్రహాలు కాదని ప్రజా సమస్యలపై నిత్యం ముఖ్యమంత్రిని పలు సందర్భాల్లో కలుస్తూ సమస్యలు విన్నవిస్తున్నామని అదేవిధంగా శాసనసభలో కూడా అనేక అంశాలను పై ప్రస్తావించి వాటికి పరిష్కారం మార్గం చూపుతున్నామని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి ప్రజలకు కనిపించడమే గగనమైపోయిందని ఇక ఎమ్మెల్యేల పరిస్థితి ఎలాంటిదో అందరికీ తెలుసని గుర్తు చేశారు. ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రజా పాలన ద్వారా ప్రజలకు ఎల్లప్పుడూ దగ్గరగా ఉంటూ అందరికీ అందుబాటులో ఉన్న సీఎంగా రేవంత్ రెడ్డికి పేరు ఉందని తెలిపారు. గత సీఎం 10 ఏళ్లపాటు ఫామ్ హౌస్ కేంద్రంగా పరిపాలన సాగిందని విమర్శించారు. ఎమ్మెల్యేలు కలవడానికి భయపడేవారని, ఎమ్మెల్యేలతో అప్పటి సీఎం కేసీఆర్ అప్పట్లో కలిసిన అంశాలను వేళ్లపై లెక్కపెట్టి చెప్పవచ్చని ఎద్దేవా చేశారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా అభివృద్ధిని మరిచి ప్రతిపక్షాలు పసలేని ఆరోపణలు చేశారని విమర్శించారు. ప్రతిపక్షాలను అసెంబ్లీలో శాసనసభ మంచి కట్టడం చేసిందన్నారు. ఈ సమావేశాల సందర్భంగా ప్రతిపక్షం తమ ఉనికి కోల్పోయిందని, అర్థం లేని ఆరోపణలు చేసి పరువు పోగొట్టుకుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు.

# షాద్ నగర్ నియోజకవర్గంపై ఆ "అల్లా" దయ ఉండాలి

**● పండుగ పూట ఎవరు పస్తులు ఉండొద్దు**
**● రంజాన్ పవిత్రమైన వంటకం "శీర్ ఖుర్మా"**
**● షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా 4వేల కుటుంబాలకు "రంజాన్ తోఫా" ● ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో "రంజాన్ తోఫా సందడి"**





**షాద్ నగర్ :** షాద్ నగర్ నియోజకవర్గంపై నిత్యం ఆ అల్లా దయ ఉండాలని కుల మతాలకు అతీతంగా జరుపుకునే రంజాన్ పండుగ భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు ప్రశాంతంగా జరుపుకోవాలని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణానికి చెందిన పలువురు పేద ముస్లింలకు రంజాన్ తోఫా కింద నిత్యవసర వస్తువులను అందజేశారు. రంజాన్ పండుగ రోజున ప్రత్యేక వంటకం అయిన "శీర్ ఖుర్మా" కు సంబంధించిన నిత్యవసర వస్తువులను పేదలకు పంపిణీ చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా నాలుగు వేల మందికి రంజాన్ తోఫా అందజేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా షాద్ నగర్ పట్టణంలో 1500 మంది ముస్లిం పేద కుటుంబాలకు రంజాన్ తోఫా తాను ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు. రంజాన్ తోఫాను పేద మహిళలకు అందజేసిన అనంతరం ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. తను గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి ఏడాది రంజాన్ పండుగను పురస్కరించుకొని నిరుపేదలకు రంజాన్ తోఫాను అందజేస్తున్నట్లు తెలిపారు. పవిత్రమైన రంజాన్ దినాన శీర్ ఖుర్మా వంటకం ప్రత్యేకమని, దీనిని ప్రతి ఒక్కరు సేవిస్తారని మతసామరస్యంతో అన్ని వర్గాలు సేమియా పాయసాన్ని తింటాయని పేర్కొన్నారు. పండగపూట నిరుపేద మహిళలు ఎవరు పస్తులు ఉండకూడదు అన్న మంచి ఉద్దేశంతో తన వంతు సాయంగా రంజాన్ తోఫాను ప్రత్యేకంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఏడాది కూడా అన్ని మండలాల్లో తన వంతు సాయంగా రంజాన్ తుఫాను అందజేస్తామని తెలిపారు. నెల రోజులపాటు పవిత్ర రంజాన్ మాసంలో కఠినమైన ఉపవాస దీక్షలు చేసి చివరగా అల్లాను ప్రసన్నం చేసుకోవడానికి జరుపుకునే ఈదుల్ ఫితర్ పండుగ ఎంతో గొప్పదని పేర్కొన్నారు. ఆర్థికంగా ఉన్నవారు ఈ మాసంలో పేదలకు జకాత్ ఇస్తారని పేర్కొన్నారు. తన వెంట రాజకీయంగా ఎంతోమంది మైనార్టీ నాయకులు వెంట ఉన్నారని వారు కూడా తమ పరిధిలో ఉన్న పేదలను పేరిట ఆదుకుంటారని, తాను చేస్తున్న దానధర్మాల్లో కూడా వారి సహాయ సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మైనార్టీ నేతలు మహమ్మద్ ఇబ్రహీం, జమ్రుత్ ఖాన్, సయ్యద్ ఖదీర్, ముబారక్ అలీ ఖాన్, షర్ఫోదీన్, వీర్లపల్లి అన్వర్, కొత్తూరు మండల పార్టీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, లింగారెడ్డిగూడెం అశోక్ తదితరులు పాల్గొన్నారు.





ముస్లిం సోదర, సోదరీమణులు ఈ పవిత్ర రంజాన్ మాసంలో సమాజంలో సామరస్యం, సొంతోషం మరియు సౌభ్రాతృత్వాన్ని పెంపొందించాలని ఆకాంక్షిస్తూ... ఎల్లుండి రంజాన్ పండగ ప్రార్ధనలు సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కోరుకుంటున్నాము..మైనార్టీలకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా నిలుస్తుంది.

## కుక్క కాటు బాధితుని పరామర్శించిన రాజేందర్ గౌడ్

**- బాధితుడికి భరోసా ఆర్థిక సహాయం అందజేత**



**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి మార్చ్ : 29 బంట్వారం:** శుక్రవారం రోజు మోతిబాగ్ కాలనిలో వీధి కుక్క కాటుకు గురైన దివ్యాంగుడు బాల్ రాజు గౌడ్ ను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు రాజేందర్ గౌడ్ పరామర్శించారు, వికారాబాద్శివరాం నగర్ కాలనీలోని బాధితుడు బాల్ రాజ్ గౌడ్ నివాసానికి వెళ్లి పరామర్శించి వైద్యపరంగా కూడా ఆదుకుంటామని భరోసా ఇచ్చి ఆర్థిక సహాయాన్ని అందజేశారు, రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ గత సంవత్సరం పైగా వీధి కుక్కల బెడద నుండి ప్రజలకు రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్ మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన ప్రభుత్వ యంత్రాంగంలో చలనం లేదని అన్నారు, వీధి కుక్కల బెడదతో తల్లిదండ్రులు తమ పిల్లలను బయటకు పంపాలంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపో యారు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు పాలకులు దీనిపై దృష్టి సారించి వీధి కుక్కల నుండి ప్రజలకు రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు



**నల్లవల్లి గ్రామంలో చాకలి కృష్ణ చనిపోవడం జరిగింది వారి కుటుంబానికి సి జి ఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి గారు 5000 సహాయం చేయడం జరిగింది నల్లవల్లి సర్పంచ్ దోమడుగు శంకర్ గారు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గారి చేతుల మీదిగా ఇవ్వడం జరిగింది నల్లవల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు పెద్దంగల మహేష్ వార్డ్ మెంబర్ శేషయ్య రామా గౌడ్ , టిఆర్ఎస్ కార్యకర్తలు దాసు నరేష చంద్రయ్య పాల్గొనడం జరిగింది**

## శనీశ్వర స్వామివారిని దర్శించుకున్నా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ మార్చి 29:** నారాయణఖేడ్ మండల పరిధిలోని పంచగావ్ గ్రామంలో ప్రసిద్ధి చెందిన దేవాలయం శనీశ్వర ఆలయంలో శనివారం రోజున అమావాస్య సందర్భంగా శనీశ్వర స్వామి వారికి అభిషేకం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి అనంతరం ఎమ్మెల్యే గారికి ఆలయ అర్చకులు మరియు శ్రీ కాశీనాథ్ బాబా సన్మానించి ఆశీర్వదించారు వారితోపాటు నారాయణఖేడ్ లోని పలు గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు





## విద్యార్థి మృతి చెందిన విషయం తెలుసుకొని గురుకులానికి వెళ్లి మృతికి గల కారణాలను తెలుసుకున్నా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

● విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం అండగా వుంటుంది: ఎమ్మెల్యే



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ మార్చి 29:** నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు (సుల్తానాబాద్ ) గురుకుల పాఠశాలలో శంకరంపేట్ మండలం చీలపల్లి గ్రామానికి చెందిన నిఖిల్ అనే విద్యార్థి ఆకస్మిక మరణ వార్త విన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి హుటాహుటిన పాఠశాలకు వెళ్లి మృతికి గల కారణాలను పాఠశాల యొక్క ప్రిన్సిపాల్ గారి ని అడిగి తెలుసుకున్నారు పాఠశాల ప్రిన్సిపాల్ చెప్పింది వాస్తవమో కాదు అని నిఖిల్ యొక్క తరగతి మిత్రులను కూడా ఎమ్మెల్యే సంజీవరెడ్డి పిలిచి నిఖిల్ తరగతి క్లాస్ రూమ్ లో మరియు ఆటలు ఆడే సమయంలో తన యొక్క ఆరోగ్యం ఎలా ఉండేదో నిఖిల్ యొక్క మిత్రులకు ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు దానికి వారి మిత్రులు క్లాస్ రూమ్ లో మాత్రం నిఖిల్ యాక్టివ్ గా మరియు ఆరోగ్యంగా ఉండేవారని వారి మిత్రులు ఎమ్మెల్యే గారికి చెప్పడం జరిగింది అనంతరం ఎమ్మెల్యే సిర్గాపూర్ మండల వైద్యాధికారి నిర్లక్ష్యం ఉందని ఎమ్మెల్యే గారి దృష్టికి రావడంతో ఎమ్మెల్యే సంగారెడ్డి జిల్లా డీహెచ్ఎమ్ వో మేడం గారికి ఫోన్ చేసి గురుకులాల్లో మరియు ప్రతి పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని స్థానిక వైద్యాధికారులు ప్రతి నెల పాఠశాలలకు వెళ్లి విద్యార్థుల యొక్క ఆరోగ్య విషయాలను తెలుసుకోవాలని మరియు ఇలాంటి సంఘటన ఇంకెప్పుడు పునరావృతం కావద్దని డి హెచ్ ఎమ్ వో గారికి మరియు పాఠశాల ప్రిన్సిపాల్ గారికి ఎమ్మెల్యే సంజీవరెడ్డి సూచించారు నిఖిల్ కుటుంబానికి ప్రభుత్వము అండగా ఉంటు ందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు బోజీరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి మాజీ సర్పంచ్ రమేష్ చౌహాన్ కాంగ్రెస్ నాయకులు, దేవదాస్,జైరాజ్, శ్యామ్ ప్రసాద్ ముదిరాజ్,మరియు పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ బృందంలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పలు చెక్కులను లబ్ధిదారులకు అందించిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ మార్చి 29:** నారాయణఖే మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే గారి స్వగృహం లో శనివారం రోజున నారాయణఖేడ్ మండల కేంద్రానికి చెందిన మూడ విఠల్ గారికి 30.000 వేయిల రూపాయలు గోస్కే శ్రీనివాస్‌కి 12.000 వేయిల రూపాయలు చెక్కులను మనూర్ మండల పరిధిలోని బెల్లాపూర్ గ్రామానికి చెందిన మేకల దత్తురెడ్డి గారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరయినా 12.000 వేయిల రూపాయల చెక్కులను మరియు సిర్గాపూర్ మండల గ్రామానికి చెందిన లలిత గారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరయినా 17.000 వేయిల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు బోజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,స్వప్న శంకరయ్య స్వామి మాజీ సర్పంచ్,లక్ష్మణ్ రెడ్డి,వెంకన్న, శంకర్ నాయక్, పెరిమళ్ గౌడ్ పాల్గొన్నారు



# బైపాస్ రోడ్డులో "గిరిజనుడి" ఇల్లు ధ్వంసం..!


● కోర్టు ఆదేశాలు ఉన్నా రాత్రికి రాత్రే విధ్వంసం

● పోలీస్ స్టేషన్లో గిరిజనుడి ఫిర్యాదు

● షాద్ నగర్ కోర్టు ఉత్తర్వులు ఉన్నా అర్ధరాత్రి విధ్వంసం

**షాద్ నగర్:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని 44 నెంబర్ జాతీయ బైపాస్ రహదారిపై రాత్రి ఓ ఇంటిని అదేవిధంగా కాంపౌండ్ వాల్ ను నేలమట్టం చేశారు. ఓ గిరిజనుడు తనకు సంబంధించిన 200 గజాల విలువైన భూమిలో కాంపౌండ్ వాల్, ఓ గదిని ప్రభుత్వ నిబంధనల ప్రకారం గతంలో నిర్మించుకున్నారు. శుక్రవారం అర్ధరాత్రి అక్కడికి వచ్చిన కొందరు ఓ జెసిబి సహాయంతో దీనిని నేలమట్టం చేశారు. దీనికి సంబంధించిన సిసి ఫుటేజ్ విజువల్స్ కూడా వెలుగు చూస్తున్నాయి. వెలిజర్ల కాలనీ తాండకు చెందిన గిరిజనుడు బాబు నాయక్ కు సంబంధించిన 200 గజాల భూమి సర్వేనెంబర్ 649 లో గల 200 గజాల విస్తీర్ణం గల ప్లాటులో 2022 సంవత్సరంలో మున్సిపాలిటీ నుండి అనుమతి తీసుకుని మరి ఇంటి నిర్మాణం చేపట్టి కాంపౌండ్ వాల్ నిర్మించారు. దీనికి ఇంటి నెంబర్ 9 - 21/1/%ూ%/1 ప్రకారం అనుమతి కూడా తీసుకున్నారు. అయితే శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత కొందరు వచ్చి జెసిబి యంత్రం సాయంతో ఇంటి నిర్మాణాన్ని నేలమట్టం చేశారు. **ఫిర్యాదులో బాధితుడు బాబు నాయక్ పేర్కొన్న విధంగా..** నేను లంబాడా కులానికి చెందిన పేద గిరిజనుడిని. రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం, చటన్‌పల్లి గ్రామంలో ఉన్న 200 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఓపెన్ ప్లాట్‌కు నేను పూర్తి యజమానిని. నేను 23-09-2022 తేదీతో రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 12908/2022 ద్వారా ఆస్తిని కొనుగోలు చేసి నేను ఆ ఆస్తిని స్వాధీనం చేసుకున్నాను. నేను రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మునిసిపాలిటీ కార్యాలయం నుండి TS-b పాస్ లెటర్ ఆఫ్ అప్రూవల్ నెం. 241120/SHAD/1119/2022, తేదీ: 27-12-2022 ప్రకారం పని ప్రారంభించడానికి ఆమోదం పొందాను, నా పైన పేర్కొన్న ఆస్తిలో నేను ఇప్పటికే కాంపౌండ్ వాల్ మరియు రూమ్ షెడ్ గదులను నిర్మించాను. మామిడి జనార్ధన్ రెడ్డి మామిడి జనార్ధన్ రెడ్డి S/o. ఎం. గోపాల్ రెడ్డి, వయస్సు: 55 సంవత్సరాలు, ప్రాంతం: వ్యాపారం, ఇంటి స్థలం 2-10, పెంజర్ల గ్రామం, కొత్తూరు మండలం, రంగారెడ్డి జిల్లా మరియు ఇతరులు గతంలో నా స్వాధీనం ఉన్న ఇంటి స్థలంలో జోక్యం చేసుకున్నారు. ఈ విషయంలో నేను గౌరవనీయులైన ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్





To,
The Station House Officer,
Shadnagar Police Station,
Shadnagar, Range Reddy District

Sir,


It is submitted that I am a poor tribal person belonging to Lambada Caste and I am the absolute owner and possessor of the open plot admeasuring 200 Sq.Yds in Sy.NO. 649 situated at Chatanpally Village, Farooqnagar Mandal, Ranga Reddy District. I acquired the said property through a registered sale deed document no. 12908/2022, dated. 23-09-2022 and I have been possession of the said property.

That I have got approved house construction permission by Office of the Shadnagar Municipality, Ranga Reddy District under TS-b Pass vide letter no. 241120/SHAD/1119/2022, dated.27-12-2022 of Letter of Approval for Commence of Work and I have already built a compound wall and tin shed rooms in my above property.

That one Mamidi Janardhan Reddy Mamidi Janardhan Reddy S/o. M. Gopal Reddy, Age: 55 yrs, Occ: Business, R/o. H-NO. 2-10, Penjarla Village, Kothur Mandal, Ranga Reddy District and others have earlier interfered with my possession and in this regard I have obtained Ad-Interim Injunction orders in in O.S. No. 63 of 2023 by the Hon'ble Pri. Junior Civil Judge, Shadnagar restraining the above stated person and his followers from interfering with my possession. That the Municipal Authorities also allotted Door No. 9-2-1/A/1 and I have been house tax to authorities vide tax assessment No. 118701823 and I am dwelling in the said house property.

జడ్జి, షాద్‌నగర్ ద్వారా 2023 యొక్క O.S. నం. 63 లో పైన పేర్కొన్న వ్యక్తి అతని అనుచరులు నా స్వాధీనంలో జోక్యం చేసుకోకుండా నిషేధిస్తూ ప్రకటన-మధ్యంతర నిషేధ ఉత్తర్వులను పొందాను. నాకు మున్సిపల్ అధికారులు డోర్ నంబర్ 9-2-1/A/1 ను కూడా కేటాయించారు. నేను పన్ను అసెస్‌మెంట్ నంబర్ 118701823 ద్వారా అధికారులకు ఇంటి పన్ను చెల్లించాను మరియు నేను చెప్పిన ఇంటి ఆస్తిలో నివసిస్తున్నాను. విషయం ఇలా ఉండగా, నిన్న 28-03-2025 అర్ధరాత్రి 1-30 గంటల ప్రాంతంలో, పైన పేర్కొన్న మామిడి జనార్ధన్ రెడ్డి మరియు అతని గూండాలు నా ఆస్తిలోకి అక్రమంగా చొరబడి, నా కాంపౌండ్ వాల్ మరియు టిన్ షెడ్ గదుల మొత్తం ఆస్తిని JCB యంత్రం ద్వారా అక్రమంగా కూల్చివేసి, నేను స్వగ్రామానికి వెళ్ళినప్పుడు నా ఆస్తిని లాక్కోవాలనే దురుద్దేశంతో ఆదేశాలను





That as the matter stood thus, yesterday i.e., 28-03-2025 in the midnight at about 1-30 PM, the above stated Mamidi Janardhan Reddy and his goondas have illegally tress passed into my property and dismantled my entire property of compound wall and tin shed rooms illegally by JCB Machine in gross violation of orders with a malafide intention to grab my property, when I went to native village.

Therefore, I request your sir to register cased under Bhartiya Nyaya Sanhitha (BNS) and SC & ST (POA) Act against the Mamidi Janardhan Reddy and his Goondas who have indulged in above stated illegal activities to grab my property for which I shall be grateful.

Yours' Faithfully
R. Babu

Ratlavath Babu S/o.
Ratlavath Ramji, Age: 44 yrs, Occ: Business, R/o. H-NO 5-59/1, Colony Tanda, Veljarla-Village, Farooqnagar Mandal, Ranga Reddy District.

Cell No. 8008052777

తీవ్రంగా ఉల్లంఘించారు. కాబట్టి, నా ఆస్తిని లాక్కోవడానికి పైన పేర్కొన్న చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిన మామిడి జనార్ధన్ రెడ్డి మరియు అతని గూండాలపై భారతీయ న్యాయ సంహిత (BNS) మరియు SC & ST (POA) చట్టం కింద కేసు నమోదు చేయాలని నేను మీ సార్‌ను అభ్యర్థిస్తున్నాను, దీనికి నేను కృతజ్ఞుడను. **కోర్టు ఉత్తర్వులు ఉన్నా దౌర్జన్యం..** ఈ ప్లాటు వివాదానికి సంబంధించి కోర్టులో కేసు నడుస్తుందని బాధితుడు బాబు నాయక్ తెలిపారు. షాద్ నగర్ న్యాయస్థానంలో ఐఏ నంబర్ 153/23 ప్రకారం బాబు నాయక్ ఇంజక్షన్ ఆర్డర్ కలిగి ఉన్నారు. అయినప్పటికీ రాత్రికి రాత్రి ఇతని ఇంటిని ధ్వంసం చేశారని బాధితుడు వాపోయాడు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని తనకు న్యాయం జరగాలని పేర్కొన్నారు..

# కార్యాలయానికి కదిలి వచ్చిన "శంకరుడు"

● ఆదాయ దృవపత్రాల జారీకి ఎందుకంత సమయం..!? ● ఫరూక్ నగర్ తహసిల్దార్ పార్థసారధిని ప్రశ్నించిన ఎమ్మెల్యే శంకర్ ● సాంకేతిక లోపాలు తలెత్తాయని తహసిల్దార్ పార్థసారధి సమాధానం ● యువతకు సకాలంలో ప్రభుత్వ ధ్రువపత్రాలు జారీచేయాలని ఆదేశాలు ● సాంకేతిక లోపాలపై కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే ● రెవిన్యూ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

**ఫరూక్ నగర్ :** రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి, ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకునే యువత వార్షిక ఆదాయం, కుల తదితర దృవపత్రాల జారీ ప్రక్రియను అధికారులు వేగవంతం చేయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రెవెన్యూ సిబ్బందికి ఆదేశించారు. శనివారం ఫరూక్ నగర్ మండల రెవెన్యూ కార్యాలయాన్ని ఎమ్మెల్యే శంకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యువత ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని రూపొందించి దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ సందర్భంగా యువకులు పెద్ద ఎత్తున దరఖాస్తు



చేసుకోవడానికి వేలాదిగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం వార్షిక ఆదాయ ధ్రువపత్రాలు, కుల తదితర సర్టిఫికెట్లను పొందడానికి కార్యాలయానికి వస్తున్నారు. ఈ నేపథ్యంలో ధ్రువపత్రాల జారీకి చాలా సమయం పడుతుందని, తమకు నిర్లక్ష్యం జరుగుతుందని యువత కొందరు ఎమ్మెల్యే కార్యాలయానికి మొరపెట్టుకోగా దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అసలు కార్యాలయంలో ఎందుకు ఇంత ఆలస్యం జరుగుతుందన్న విషయాలను స్వయంగా తెలుసుకోవడానికి "కార్యాలయానికి కదలి వచ్చారు". ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ పార్థసారధిని ఏం జరుగుతుందని? ప్రశ్నించారు. ధ్రువ పత్రాల జారీ ప్రక్రియలో ఎందుకు ఆలస్యం? జరుగుతుందని సిబ్బందిని ప్రశ్నించారు. వారం రోజుల్లో దాదాపు 1249 దరఖాస్తులు వార్షిక ఆదాయం ఇతర దృవ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్నారని అయితే వీటిని వేగవంతంగా ఇచ్చేందుకు సిబ్బంది అహర్నిశలు పనిచేస్తున్నారని ఎమ్మెల్యేకు సూచించారు. అయితే సాంకేతిక లోపాలతో సర్వర్ డౌన్ అవుతుండడంతో ధృవ పత్రాల జారీకి కొంత జాప్యం జరుగుతుందని అధికారి ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంటనే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి ఫోన్ లో మాట్లాడారు. రాజీవ్ యువ వికాస్ కార్యక్రమం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రభుత్వం చేపడుతుందని యువత ఎందరో దీనిని సద్వినియోగం చేసుకోవడానికి ధ్రువ పత్రాల కోసం కార్యాలయానికి వస్తున్నారని సాంకేతిక లోపాలను సవరించి వెంటనే యువత దరఖాస్తు చేసుకునే అంశాలపై దృష్టి పెట్టిందని వారికి తగిన సమయంలో సర్టిఫికెట్లను అందజేయాలని ఎమ్మెల్యే కలెక్టర్ ను కోరారు. దీంతో కలెక్టర్ సాంకేతికంగా ఏర్పడిన సమస్యలను వెంటనే అధిగమించి అన్ని కార్యాలయాల్లో యువతకు సకాలంలో సర్టిఫికెట్లు అందజేసే విధంగా కృషి చేస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. **ఆలస్యం జరగొద్దు - ఎమ్మెల్యే శంకర్ ఆదేశాలు ...** రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వన్ టైం సెటిల్మెంట్ తరహా ఒక గొప్ప అవకాశాన్ని ఇస్తుందని ఈ పథకం వస్తే యువకులు లైఫ్ లో బాగా సెటిల్ అవుతారని ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు. అందుకే యువత వీటిని పొందడానికి ప్రభుత్వ నిబంధనలను పాటించడానికి సర్టిఫికెట్ల కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని, ఈ సమస్య తెలిసి స్వయంగా తానే పరిశీలించడానికి వచ్చానని ఎమ్మెల్యే తెలిపారు. సాంకేతిక సమస్యలను అధికారులు పరిష్కరించి వెంటనే అందరికీ సర్టిఫికెట్లు జారీ చేసేందుకు కృషి చేస్తారని తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన 1249 కి పైగా వచ్చిన దరఖాస్తులను వెంటనే విడుదల చేసే విధంగా చొరవ చూపాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, సయ్యద్ ఖదీర్, డాకం మనీష్, సోలిపూర్ అనిల్, గంగమౌని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న డంపింగ్ యార్డ్ వ్యతిరేకంగా నిరసనలు

**గుమ్మడిదల:** గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి ప్యారానగర్ డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా స్థానిక ప్రజలు నిరసనలు కొనసాగుతున్నాయి. మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతుండగా, శనివారంతో రిలే నిరాహార దీక్షలు 53వ రోజుకు చేరుకున్నాయి. శనివారం అనంతారం రెడ్డి సంఘం దీక్షలో సంఘీభావం ప్రకటించింది. ఈ సందర్భంగా సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, "డంపింగ్ యార్డ్ కారణంగా వాతావరణ కాలుష్యం పెరిగిపోతోంది. భూముల ఆస్తుల విలువ తగ్గిపోతోంది" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో రెడ్డి సంఘం ప్రతినిధులు పంగ వీరారెడ్డి, ఊట్ల యాదిరెడ్డి, గోసుకొండ సాయిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, నరసింహారెడ్డి, దయాకర్ రెడ్డి, నరసింహ రెడ్డి, విప్ప కరుణాకర్




రెడ్డి జేఏసీ నాయకులు మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ లు నరసింహారెడ్డి, దోమడుగు బాల్ రెడ్డి రైతు సంఘం అధ్యక్షులు అమ్మగారి సదానంద రెడ్డి, పోచుగారి మోహన్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి జయపాల్ రెడ్డి, అంజనేయులు, బాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఆయుబ్, సుధాకర్ రెడ్డి, బిక్షపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. **ప్రభుత్వానికి ప్రజల విజ్ఞప్తి** డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలని మండల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. సమస్యపై తగిన చర్యలు తీసుకొని, ప్రజల ఆందోళనలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మనపిల్లలను చేర్చాలి: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** కలెక్టర్ అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం. ఎస్సీ ఎస్టీల సంక్షేమం కోసం చేపట్టిన పథకాలపై చర్చ. స్వయం ఉపాధి పథకాల అమలులో ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిరుపేదలకు మెరుగైన వైద్య వైద్య సేవలు. ఎస్సీ ఎస్టీ వర్గాలపై జరిగే దాడులను అరికట్టే ఎందుకు ప్రత్యేక చర్యలు. పారదర్శకంగా విచారణ బాధితులకు న్యాయం అందించేందుకు ప్రభుత్వపరంగా చర్యలు. మన పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పేలా చర్యలు తీసుకోవాలని, బడిబాట కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సహకరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు కోరారు . ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వ పరంగా కల్పిస్తున్న సౌకర్యాలను కలెక్టర్ వివరించారు.శనివారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశమందిరంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ క్రాంతి వల్లూరు అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు . ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, కమిటీ సభ్యులు, పాల్గొని జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, వాటి అమలు తీరును సమీక్షించారు. సామాజిక న్యాయం %డ% హక్కుల పరిరక్షణ , వెనుకబడిన తరగతుల, గిరిజన %డ% దళిత వర్గాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం (SC/ST POA Act) అమలు %డ% కేసుల పరిశీలన. కులవృత్తుల అభివృద్ధి, ఆర్థిక సహాయ పథకాల పురోగతి. విద్య, ఉపాధి,



స్వయం ఉపాధి అవకాశాల కల్పనకు తీసుకుంటున్న చర్యలు. ప్రభుత్వ వసతిగృహాలు, గురుకుల పాఠశాలల నిర్వహణపై సమీక్ష జరిపారు.ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ ,సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణ , వెనుకబడిన తరగతుల, గిరిజన , దళిత వర్గాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు . సంక్షేమ వసతి గృహాలలో మెరుగైన వసతుల కల్పన కోసం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వ పరంగా కల్పిస్తున్న సౌకర్యాలను కలెక్టర్ వివరించారు. ఉపాధి కల్పనలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రిజర్వేషన్ అమలు. స్టైఫండ్, ఉపకార వేతనాల పంపిణీ , అమలులో సాంకేతిక సమస్యలు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కేటాయించిన భూముల రక్షణ. అక్రమ ఆక్రమణలను అరికట్టి అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను



ఆదేశించారు . సంక్షేమ హాస్టళ్లలో ఆహార నాణ్యతపై సమీక్ష. అంగన్వాడీ కేంద్రాల పనితీరు, పిల్లల ఆరోగ్య సంరక్షణ. తనిఖీలు నిర్వహించాలని అన్నారు .ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరిగే దాడులను అరికట్టేందుకు తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలు. బాధితులకు ప్రభుత్వ పరంగా సహాయం, పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదుల స్వీకరణ, విచారణలో పారదర్శకత. నిరపాయంగా బాధితులకు న్యాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ సంజీవరెడ్డి , జిల్లా సాంఘికసంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి , జిల్లావెనుకబడినతరగతుల సంక్షేమ శాఖ అధికారి జగదీష్ , ఆర్డీఓలు ,డీస్పీలు , జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## ఇఫ్తార్ విందులో పాల్గొన్నా మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ మార్చి 29:** నారాయణఖేడ్ పట్టణంలోని హాష్మీ మజీద్లో రంజాన్ పర్వదినం సందర్భంగా నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసి ఉపవాస దీక్షలు విరమింపజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, మండల మాజీ కోఆప్స్ సభ్యులు నవాబ్,మాజీ ఎంపీటీసీ ముజామిల్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, నాయకులు ఉబెద్, అబ్బు పటేల్, చింటు నరేష్, సలీం,నాథక్, ముజీబ్, తదితరులు ఉన్నారు

# జిల్లా ప్రజలందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు మాజీ జెడ్పిటిసి సంతోష రాజు,జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ,శుభాకాంక్షలు తెలిపింది

**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి మార్చ్ :29 బంట్వారం:** వికారాబాద్ జిల్లా ప్రజల అందరికీ జిల్లాలో జరుపుకునే ఉగాది పండుగ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మాజీ జెడ్పిటిసి కోటపల్లి సంతోషా రాజు , జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఉగాది పండుగ శు భాకాంక్షలు తెలిపింది, ఈ సందర్భంగా శనివారం రోజు ఆమె మా ప్రతినిధితో మాట్లాడుతూ,ఉగాది అంటే అందరికి గుర్తుకు వచ్చేది తెలుగు వారి పండుగ. తెలుగు సంవత్సరం ఈ రోజు నుంచే ప్రారంభమవుతుంది. కాబట్టి ఇది తెలుగు వారి పండుగ గుర్తింపు తెచ్చుకుంది. చైత్ర శుద్ధ పాడ్యమి నాడు వచ్చే ఈ పర్వదినానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఈ నూతన సంవత్సరంలో రాశిఫలాలు, గ్రహస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకొని గ్రహశాంతులు లాంటివి జరిపించుకొని సుఖంగా ఉండేందుకు పంచంగ శ్రవణాన్ని చేస్తారు. మరికొన్ని రోజుల్లో శార్వరి నామ సంవత్సరానికి ముగింపు పలికి 'ప్లవ' నామ సంవత్సరానికి స్వాగతం పలకనున్న నేపథ్యంలో ఉగాది విశిష్టత, చరిత్ర గురించి. తెలిపింది చైత్ర మాసం శుక్లపక్షం పాడ్యమి రోజున ఆ విధాత ఈ జగత్తును సృష్టించాడని నమ్ముతారు. సోమకుడు వేదాలను తస్కరించిన కారణంగా మత్స్యావతారం ధరించిన విష్ణువు అతడిని సంహరించి వాటిని తిరిగి బ్రహ్మదేవుడికి అప్పగించిన సందర్భంగా 'ఉగాది' ఆచరణలోకి వచ్చిందని పురాణప్రతీతి. చైత్ర శుద్ధ పాడ్యమి రోజున సూర్యోదయ వేళలో బ్రహ్మ దేవుడు సృష్టిని సృష్టించాడని అంటారు. అంటే కాలగణాన్ని గ్రహ, నక్షత్ర, ఋతు, మాస వర్ష వర్షాధికులను బ్రహ్మదేవుడు ఆ రోజు



వర్తింపజేస్తాడని నమ్మకం. అంతేకాకుండా వసంత ఋతువు కూడా ఈ రోజు నుంచే ప్రారంభమవుతుంది. అందుకే నూతన జీవితానికి నాందిగా ఉగాది పండుగను జరుపుకుంటారు. శాలివాహనుడు పట్టాభిషిక్తుడైన ఈ రోజు ప్రాశస్త్యంలోకి వచ్చిందని మరో గాథ ఉంది. 'ఉగాది', 'యుగాది' అనే రెండు పదాలు వాడుకలో ఉన్నాయి. 'ఉగ' అంటే నక్షత్ర గమనం. నక్షత్ర గమనానికి ఆది ఉగాది అంటే సృష్టి ఆరంభమైనదినమే ఉగాది. యుగం అనగా 'ద్వయంబీ లేదా 'జంట' అని అర్థం. ఉత్తరాయణ, దక్షిణాయణ ద్వయ సంయుతం యుగం కాగా.ఆ యుగానికి ఆది యుగాదిగా మారింది. ఉగాది శబ్దానికి ప్రతిరూపంగా ఉగాదిగా రూపొందింది.తెల్లుగువారే కాకుండా మరాఠీలు కూడా ఈ రోజు 'గుడిపడ్వా'గా, తమిళులు 'పుత్తాండు' అనే పేరుతో, మలయాళీలు 'విషు' అనే పేరుతో, సిక్కులు 'వైశాఖీ'గా, బెంగాలీలు 'పోయ్ లా బైశాఖ్' గా జరుపుకుంటారు

## ప్రజలకు కాంగ్రెస్ నేత ఎం. యుగంధర్ రెడ్డి ఉగాది పండుగ శుభాకాంక్షలు....



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం లో నివసిస్తున్న ప్రజానీకానికి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నేతలు, అభిమానులకు శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పండుగ శు భాకాంక్షలు తెలియజేస్తున్నట్లు కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మారెడ్డి యుగంధర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలుగు ప్రజల ఉగాది పండగ, తెలుగు ప్రజల నూతన సంవత్సర వేడుకలు ప్రారంభంలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉండాలని, దినదినం అభివృద్ధి చెందుతూ మంచి మార్గములో నడుచుకుంటూ పది మందికి ఉపయోగ పడేలా సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపు ఇచ్చారు. ఉగాది పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి మరింత ముందుకు దూసుకు పోయేందుకు కార్యక్రమాలను సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## యాసంగి ధాన్యం కొనుగోలుకు అవసరమైన చేయాలి: జిల్లా అదనపు కలెక్టర్ మాధురి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** జిల్లాలో 216 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు.సహకార శాఖ, ఐకెపి, పోలీసు, రవాణా శాఖ సిబ్బందితో ధాన్యం కొనుగోలు పై అదనపు కలెక్టర్ సమీక్ష.యాసంగి ధాన్యం కొనుగోలు కోసం అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) మాధురి అన్నారు. యాసంగి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ మాధురి అధ్యక్షతన సహకార శాఖ ,ఐకెపి, రవాణా, పోలీసు, రెవెన్యూ ,వ్యవసాయ శాఖ,అధికారులతో రైస్ మిల్లర్లు, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడారు. జిల్లాలో 24 -25 సంవత్సరానికి జిల్లాలో 216 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. 195 కేంద్రాలు దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కోసం ఏర్పాటు చేయనున్నట్లు, 21 కొనుగోలు కేంద్రాలు సన్నరకం ధాన్యం కోసం ఏర్పాటు చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు . 93 ధాన్యం కొనుగోలు కేంద్రాలు సహకార శాఖ ఆధ్వర్యంలో, ఐకెపి ఆధ్వర్యంలో 89 కొనుగోలు కేంద్రాలు ,33 కొనుగోలు కేంద్రాలు డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ,ఒక కొనుగోలు కేంద్రాన్ని ఎఫ్ఎస్ సి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. యాసంగిలో జిల్లాలో పండిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని రకాల ఏర్పట్లు చేయాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి సంజీవ్ రావు , డిసిఎస్ఓ, శ్రీనివాస్ రెడ్డి డీఎస్ఓ, జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్ , జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్ , జిల్లా తూనికల కొలతల శాఖ అధికారి , ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



# విజయ డైరీ పార్లర్లను ప్రారంభించిన కలెక్టర్ వల్లూరు క్రాంతి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** తెలంగాణ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ వారి విజయ డైరీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.చంద్రశేఖర్ రెడ్డి మరియు రాష్ట్ర విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ గోపాల్ సింగ్ పాల్గొన్నారు.మహిళా శక్తి ఆధ్వర్యంలో విజయ డైరీ బైపాస్ రోడ్ నందు గల జిల్లా మహిళా సమైఖ్య భవన సముదాయం లో విజయ డైరీ పార్లర్ ను, మరియు ప్రభుత్వ వైద్య కళాశాల నందు విజయ డైరీ పార్లర్ ను ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విజయ డైరీ ఉత్పత్తులను ప్రజలకు అందుబాటులో ఉండే విధముగా పట్టణంలోని అన్ని ప్రధాన కూడలిలో విజయ డైరీ పార్లర్ లను ఏర్పాటు చేయాలని సూచించారు.విజయ ఉత్పత్తులు నాణ్యమైనవి అని ప్రజలు అందరు విజయ పాలు మరియు పాల పదార్థాలను వాడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ కె.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల్లో విజయ పార్లర్ లను ఏర్పాటు చేయనున్నట్లు తద్వారా యువతకు ఉపాధి కల్పించే ఏర్పా ట్లు చేయనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని



ప్రదేశాలలో విజయ ఉత్పత్తులు అందుబాటులో ఉంచే క్రమంలో హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాలకు వాహనాలు ఏర్పాటు చేసి విజయ పాలు మరియు పాల ఉత్పత్తులు సరఫరా చేస్తామని చెప్పారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా విజయ డైరీ పార్లర్ లను ఏర్పాటు చేయవచ్చునని తెలిపారు.దీని ద్వారా నిరుద్యోగ సమస్యను నిర్మూలించవచ్చని తెలిపారు. మార్కెట్ లో నకిలీ విజయ పాలు లభ్యం అవుతున్నాయని, ప్రజలందరు " విజయ తెలంగాణ" ఉత్పత్తులనే వాడాలని కోరారు.జిల్లాలో విజయ పాల విక్రయాలు పెంచుకొనుటకు మరిన్ని విజయ డైరీ పార్లర్ లను ఏర్పాటు చేస్తామని, విజయ ఉత్పత్తులు అందరికి అందుబాటులో ఉంచుటకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, జనరల్ మేనేజర్ మధుసూదన్ రావ్, విజయ డైరీ ఉద్యోగులు, పాడి రైతులు పాల్గొన్నారు.

## ప్రజలందరికి శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు...

**- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.”**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఉగాది పర్వదినం శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో అన్నీ శుభాలు జరగాలని, ప్రజలందరు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఆకాక్షించారు. షడ్రుచుల సమ్మేళనమయిన ఉగాది పచ్చడి మన సంస్కృతీ, సంప్రదాయాలకు, ఆచార వ్యవహారాలకు ఆహారపు అలవాట్లకు అద్దం పడుతుంది అన్నారు. ఈ నూతన తెలుగు సంవత్సరంలో ప్రతీ ఒక్కరి జీవితం కొత్త ఆశలు, ఆశయాలు, ఆలోచనలతో నవ వసంతం ఆనందమయం కావాలని ఆశిస్తూ, ప్రజలందరికి శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దడమే ప్రజాప్రభుత్వం లక్ష్యమని, ప్రజల ఆకాంక్షలకనుగుణంగా పనిచేస్తుందని, భవిష్యత్తులో పేద ప్రజలందరికి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు.

## నియో గీతాంజలి స్కూల్లో విద్యార్థులచే ఘనంగా ఉగాది వేడుకలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నిజాంపేటలోని నియో గీతాంజలి స్కూల్లో విద్యార్థుల ఆధ్వర్యంలో వేడుకలు వైభవంగా జరిగాయి. ఉగాది పండుగను పురస్కరించుకొని విద్యార్థులు పలు రాష్ట్రాల సాంప్రదాయ వస్త్రాలు ధరించి అందర్నీ ఆకట్టుకున్నారు.నియో గీతాంజలి డైరెక్టర్ రమాదేవి ప్రిన్సిపాల్ రఘుబాల లు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్కూల్ ప్రిన్సిపల్ రఘుబాల స్కూల్ డైరెక్టర్ రమాదేవి మాట్లాడుతూ సాంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ ఉగాది పండుగ యొక్క విశిష్టతలను భవిష్యత్ తరాలకు కళ్ళకు కట్టినట్టుగా పండుగ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.ఉగాది పంచాంగాన్ని చదివి వినిపించి అందరికీ ఉగాది పచ్చడిని పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మూసాపేటలో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని మూసాపేట్ డివిజన్ లో శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. మల్కాజిగిరి పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షులు కాంటెస్ట్ కార్పొరేటర్ ఉప్పు రామకృష్ణ వారి ఆధ్వర్యంలో మూసాపేట్ డివిజన్ లో ని గుడ్ షెడ్ రోడ్ లో, శ్రీహరి నగర్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘన్మంగా జరిగాయి. ఈ సందర్భంగా నేతలు పార్టీ జండా ని ఆవిష్కరణ చేసి ప్రజల కి మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది. నేతలు కొత్త పల్లి రాము గౌడ్, పద్ద వాసుదేవ రావు, జంకుడు రామా రావు, అనిల్, మల్లేష్ యాదవ్ గణపతి, మల్లేష్ గుప్తా, కెఎన్ఆర్, నగేష్, సరస్వతి, కోటి, మండల వేణు, బాలయ్య, రమణ పాల్గొన్నారు.

## మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు...అల్వాల ఎల్లయ్య



**బచ్చన్నపేట మార్చి 29:**–కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల ప్రధాన కార్యదర్శి ఆల్వాల ఎల్లయ్య మండల ప్రజలకు నూతన సంవత్సరాది ఉగాది పండుగ శు భాకాంక్షలు తెలిపారు. తెలుగు వారి పండుగలు ఉగాది పండుగతోనే మొదలవుతాయని శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ మండల ప్రజలందరి జీవితంలో కొత్త వెలుగులు నింపాలని, ప్రజల జీవితాల్లో విజయాలు, సంపదలు, సంతృప్తి సమృద్ధిగా సమకూరాలని, యువత కొత్త ఆశయాలు, ఆలోచనలతో ముందుకు సాగాలని, ఆకాంక్షించారు.

# అపరచాణుక్యుడు “నల్లమిల్లి”రాజకీయ చరిత్రలో సృష్టించిన సరికొత్త అధ్యాయం









**తెలుగు – వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** సరిగ్గా ఏడాది క్రితం అసెంబ్లీ ఎన్నికల్లో అప్పటి ప్రతిపక్ష టిడిపి నేత, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి కూటమి ఒప్పందంలో భాగంగా “అనపర్తి” అసెంబ్లీ సీటు బిజెపికి కేటాయించడం, అభ్యర్థిగా ఎమ్ ఎస్ ఆర్ కె రాజును ప్రకటించడంతో నియోజకవర్గంలో రాజకీయ ప్రకంపనలు సృష్టించింది. అప్పటికే ప్రతిపక్ష నేతగా అలుపెరుగని పోరాటం చేస్తూ ఎన్నో కేసులను సైతం ఎదుర్కొని జైలుకు కూడా వెళ్లి వచ్చిన నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మార్చి 29 2024 న “న్యాయం కోసం నల్లమిల్లి”అంటూ ప్రజల్లోకి రావడం తల్లి సత్యవతి సత్య, సతీమణి మహాలక్ష్మి, కుమారుడు, కుమార్తె నల్లమిల్లి మనోజ్ రెడ్డి, డాక్టర్ సనాతనతో 20 రోజులపాటు అలుపెరుగని పోరాటం,వెనుకడుగు వేయకుండా ముందుకు వెళ్ళడం అంతే అండగా పార్టీ నేతలు, నల్లమిల్లి అభిమానులు, కార్యకర్తలు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సీటు సాధించేవరకు ఆయన వెన్నంటి ఉండటం దేశ రాజకీయ చరిత్రలోనే ఒక చారిత్రాత్మక ఘట్టంగా చెప్పవచ్చు.దీనిని చూసిన రాజకీయ పండితుల సైతం రాజకీయ చతురత కలిగిన రామకృష్ణారెడ్డి చాణక్యతకు నివ్వెరపోయిన పరిస్థితి. ఒకపక్క బిజెపి అభ్యర్థి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తుండగా ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి “న్యాయం కోసం నల్లమిల్లి” అంటూ చేసిన కార్యక్రమ ఫలితంగా చివరికి టిడిపి మాజీ ఎమ్మెల్యేగా ఉన్న రామకృష్ణారెడ్డిని పిలిచి బిజెపి సీటు ఇవ్వడం అనపర్తి రాజకీయ చరిత్రలోనే కాదు దేశ రాజకీయ చరిత్రలోనే ఒక సరికొత్త అధ్యాయంగా చెప్పవచ్చు. పార్టీ గుర్తు మారడం,ఎన్నికల ప్రచారానికి అతి తక్కువ సమయం ఉండటంతో ఇక రామకృష్ణారెడ్డి ఓటమి ఖాయం అని అధికార పక్షం నేతలు ఆనంద పడటం జరిగిందనేది అప్పుడు ప్రజల్లో ప్రచారం జోరుగా సాగింది.రాజకీయ చతురత కలిగిన రామకృష్ణారెడ్డి ఇవేమీ పట్టించుకోకుండా టిడిపి,జనసేన, బిజెపి నేతలు కార్యకర్తలతో మమేకమై గెలిపించి ధ్యేయంగా తమ కొత్త గుర్తు కమలం ప్రజల్లోకి తీసుకుని వెళ్ళడం అప్పుడు కూటమిలోనే కాకుండా అధికారపక్షంలో కూడా చర్చనీయాచంగా మారింది. చివరికి సుమారు 22వ వేల ఓట్ల మెజార్టీతో రామకృష్ణారెడ్డి కమలం గుత్తి పై విజయం సాధించి తన సత్తా చాటి సరికొత్త రాజకీయ చరిత్రను సృష్టించారు. ఈ సందర్భంగా అనపర్తి మండలం మహేంద్రవాడలో న్యాయం కోసం నల్లమిల్లి కార్యక్రమం ఏడాది పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి ఆనాడు తమ కోసం ప్రయాణం కూడా త్యాగం చేయడానికి వెనుకాడని పలువురు కార్యకర్తలను ఎమ్మెల్యే నల్లమిల్లి, కుటుంబ సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి వ్యవస్థాపక సభ్యులు, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలారెడ్డి సతీమణి సత్యవతి,ఎమ్మెల్యే సతీమణి మహాలక్ష్మి, కుమారుడు, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి సుమేఘరెడ్డి దంపతులు, పార్టీ అనపర్తి మండల అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, ఎన్డీఏ కూటమి నేతలు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక

**● షాద్ నగర్ పౌల్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షులు పాతూరి వెంకట్రావు ● అజిజియ అబ్దుల్ సత్తార్ మజీద్ లో ఘనంగా ఇఫ్తార్ విందు ● హాజరైన షాద్ నగర్ ప్రముఖ సీనియర్ న్యాయవాది “అబ్దుల్ కరీం”**





**షాద్ నగర్:** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సమరస్యానికి ప్రతీక అని షాద్ నగర్ పౌల్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షులు పాతూరి వెంకట్రావు అన్నారు. శనివారం సాయంత్రం పట్టణంలోని అజీజియా అబ్దుల్ సత్తార్ మజీద్ లో స్థానిక పౌల్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షులు సీనియర్ నేత పాతూరి వెంకట్రావు ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఇచ్చారు. షాద్ నగర్ పట్టణ ప్రముఖ న్యాయవాది, అజీజియా అబ్దుల్ సత్తార్ మజీద్ ధర్మకర్త అబ్దుల్ కరీం ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. పట్టణానికి చెందిన ముస్లిం సోదరులతో పాటు ప్రముఖ కార్మిక నాయకుడు వినపక ప్రభాకర్, పౌల్ట్రీ పరిశ్రమ కవిత నజీర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పౌల్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షులు పాతూరి వెంకట్రావు తరపున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు ఎంతో భక్తి శ్రద్ధలతో పాటిస్తారని, అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరికీ ఉండాలని కోరారు. మత పెద్దలతో ప్రత్యేక ప్రార్థన నిర్వహించిన.. అనంతరం ముస్లిం సోదరులకు ఉపవాస దీక్షను విరమింపజేశారు. అద్వకేట్ అబ్దుల్ కరీం మాట్లాడుతూ.. పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయం అన్నారు. రంజాన్ మాసం మతసామారాస్యానికి ప్రతికగా నిలుస్తుందన్నారు. ఇఫ్తార్ విందులతో సోదర భావం పెంపొంది, ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఇఫ్తార్ విందును అందజేసిన వెంకట్రావుకు అద్వకేట్ కరీం కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పాతూరు వెంకట్రావు తిరుపాక ప్రభాకర్ నజీర్ తదితరులు ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.సలీం వసీం ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో ఘనంగా ఉగాది, రంజాన్ వేడుకలు





**● సెయింట్ జూడ్స్ ప్రైమరీ పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ**
**● అలరించిన విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ● సర్వ మతాల సారం ఒక్కటే**
**● పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి**

**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి మార్చ్ : 29 బంట్వారం:** వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 29 తెలుగు వెలుగు: పాఠశాలలో ఘనంగా ముందస్తుగా ఉగాది రంజాన్ పర్వదిన పండుగలను పురస్కరించుకొని శనివారం నాడు పాఠశాల ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. సాంస్కృతి, సాంప్రదాయాల్లో పండుగలు ఒక భాగమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి అన్నారు. ముందుగా విద్యార్థులకు శ్రీ విశ్వ వాసు నామ సంవత్సర ఉగాది,రంజా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు .పండగలను పురస్కరించుకొని ఉషారాణి మాట్లాడుతూ ప్రకృతిలోని మార్పులకు అనుగుణంగా తెలుగు నెలలు ఏర్పడ్డాయని, తిథి వార, నక్షత్రాల, గురించి విపులంగా అవగాహన కల్పించారు.ఋతువులకు అనుగుణంగా మన జీవన విధానం కొనసాగుతుందన్నారు. ఉగాది తెలుగు లోగిళ్ళలో నవ కాంతులను నింపుతుందని చెప్పారు. ఉగాది అంటే షడ్రుచుల సమ్మేలమని , కష్టసుఖాలను సమాన రీతిలో చూడాలని, కష్టం వచ్చినప్పుడు కుంగిపోవద్దని, సుఖం వచ్చినప్పుడు పొంగిపోవద్దని, జీవితమంటే తీపి చేదుల కలయిక అని, అన్నిటిని తట్టుకొని జీవిత లక్ష్యాలను సాధించాలని సూచించారు. పాఠశాల ఆవరణంలో ముస్లిం హిందూ పిల్లలు వారి సాంప్రదాయ దుస్తుల వేషధారణలో విద్యార్థులు మెరిసారు. విద్యార్థుల ఐక్యత భావన చూస్తే చాలా సంతోషం కలిగిస్తుందని ఆమె వివరించారు. పవిత్ర రంజాన్ మాసం ముస్లిం సోదరీ సోదరీమణుల పండుగ వేడుకలు పురస్కరించుకొని పవిత్ర రంజాన్ మాసం ప్రత్యేకతను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. సర్వ మతాల సారం ఒక్కటేనని ఉషారాణి అన్నారు. మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండగ అన్నారు. పవిత్ర రంజాన్ పండుగపై విద్యార్థులకు వివరించారు. భారత దేశంలో భిన్నత్వంలో ఏకత్వంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉంటారని చెప్పారు. దైవభక్తి శాంతి,సమైక్యతకు సోదర స్నేహ భావాలు , దానధర్మాలు వంటి దివ్య సుగుణాల పరిమళభరిత సారమే రంజాన్ పర్వదినం అన్నారు. ఉపవాస దీక్షలు ఆరాధన ప్రార్థనలు మనుషులలో ప్రేమ సోదర భావం మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ ఉపవాసాలు, ఇఫ్తార్ల ముఖ్య ఉద్దేశం అన్నారు.అనంతరం ముస్లిం విద్యార్థిని విద్యార్థులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంప్రదాయ నృత్యాలు పాటలతో అలరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం పాఠశాల ఉపాధ్యాయలు అర్చన, శిరీన్, స్వప్న, శ్యామల, రజియా, ఖాజా, దీపిక, పద్మ, సరిత, శోభ రాణి, ఫారహీన్, స్వాతి, జ్యోతి, మల్లమ్మ, రుక్సానా, రేణుక, ఫజల్, సంతోషి, శ్రీ లలిత, హేమ లత, కల్పనా, ఆమనీ, కవిత, సుజాత, గీత రాణి, ప్రియాంక, కృష్ణ వేణి, సంతోషి, స్వరూప, భాగ్య లక్ష్మి, మహబూబ్, శామీమ్, జభిమున్నిసా, మధుప్రియ, మాధవి, సరిత, పోచమ్మ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# సంక్షేమ పథకాల అమలులో అధికారులు అంకితభావంతో పని చేయాలి

- 365 రోజులు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటా..
- కాంగ్రెస్ ప్రభుత్వ ప్రత్యేక చొరవతో దేవాదుల 3వ దశ పంపును ప్రారంభించుకున్నాం
- రాజకీయ జన్మను ఇచ్చిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజల ఋణం తీర్చుకుంటా..
- ఏడాదిలో దేవాదులను పూర్తి చేసి నియోజకవర్గ ప్రజలకు అంకితం ఇస్తా
- కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి







**హనుమకొండ, మార్చి 29:** కల్యాణ లక్ష్మి లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్న నెల రోజుల లోపు చెక్కులు అందించే విధంగా అధికారులు పని చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎంపీడివో కార్యాలయం ఆవరణలో వేలేరు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్మసాగర్ మండలానికి సంబందించిన 14మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ. 14లక్షల 01వేయి 624 రూపాయల విలువ గల చెక్కులను అలాగే 88మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 28లక్షల 81వేల రూపాయల విలువగల చెక్కులను మొత్తం 102మంది లబ్ధిదారులకు రూ. 42లక్షల 82వేల 624రూపాయల విలువగల చెక్కులను మరియు వేలేరు మండలానికి సంబంధించిన 10 మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ. 10లక్షల 01వేయి 160రూపాయల విలువగల చెక్కులను అలాగే 26మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు రూ. 8లక్షల 09వేల 500రూపాయల విలువగల చెక్కులను మొత్తం 36మంది లబ్ధిదారులకు 18లక్షల 10వేల 660రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజాక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అనారోగ్యానికి గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆపన్న హస్తం అందిస్తుందని వెల్లడించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు నేరుగా ఆర్థిక సహాయం చేరే విధంగా అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. కల్యాణ లక్ష్మి లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్న నెల రోజులలోపు చెక్కులు అందే విధంగా ఎప్పటికప్పుడు దరఖాస్తులు పరిశీలించాలని అధికారులకు సూచించారు. కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు ఎవరికీ కూడా ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని, ఒకవేళ ఎవరైనా డబ్బులు అడిగితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఏడాదిలో 365రోజులు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఎలాంటి అవినీతి లేకుండా లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ వల్ల దేవాదుల మూడవ దశలోని బాహుబలి పంపు ను ఈ నెల 27వ తేదీన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి గార్లతో కలిసి ప్రారభించుకున్నట్లు తెలిపారు. అతి త్వరలో మూడవ దశను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. గత బిఆరఎస్ ప్రభుత్వం 5వేల కోట్లతో పూర్తి అయ్యే దేవాదులను నిర్లక్ష్యం చేసి లక్ష కోట్లతో కుంగిపోయిన కాళేశ్వరం కట్టారని ఆరోపించారు. కొంత మంది మాట్లాడుతూ కడియం శ్రీహరికి దేవాదులకు సంబంధం లేదు.... కడియం శ్రీహరి దేవాదులను ఎన్నడూ పట్టించుకోలేదు అని మాట్లాడుతున్నారు. వాళ్ళను చుస్తే జాలి పడాలో, నవ్వాలో అర్థం కావడం లేదని ఏద్దేవా చేశారు. ఏనాడూ కాలువల మొఖం చూడని వారు ఈ రోజు చేసే పసలేని, పనికిరాని విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. తాను ఎమ్మెల్యే గా ఎన్నికైన తర్వాత కాలువల వెంట తిరుగుతూ ఒక్కో గ్రామానికి, ఒక్కో మండలానికి నీరు చేరే విధంగా పనులు చేయిస్తున్నని తెలిపారు. నియోజకవర్గం లోని ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించాలనే సంకల్పం తో పని చేస్తున్నానని పేర్కొన్నారు. ఏడాది కాలంలో దేవాదులను పూర్తి చేసి నియోజకవర్గ ప్రజలకు అంకితం ఇస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల నాయకులు, లబ్ధిదారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవణా అథారిటీ మెదక్ జిల్లా సభ్యులుగా ఎస్ మల్లారెడ్డి నియామకం

**టేక్మాల్, మార్చి 29:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా అథారిటీ మెదక్ జిల్లా సభ్యులుగా టేక్మాల్ మండలం కోరంపల్లి గ్రామానికి చెందిన ఎస్ మల్లారెడ్డి నియామకం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్షం వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శనివారం మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. మల్లారెడ్డి.మాట్లాడుతూ నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఎల్లవేళలా ప్రజా సమస్యల కోసం పాటుపడతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టెక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్, సీనియర్ నాయకులు సుబేదార్ మానికిషన్,జోగిపేటమార్కెట్ కమిటీ సభ్యులు ఎల్లంపల్లి సత్యనారాయణ, సుధాకర్ సార్, మాజీ వైస్ ఎంపీపీ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, ఎల్లంపల్లి రాజు గౌడ్, ఆకులపల్లి పాపయ్య, చంద్రమోహన్ రెడ్డి, భక్తుల కిషోర్, మాజీ కో ఆప్షన్ షేక్ మజార్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్, అంజయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ

### - ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం

**రామడుగు, మర్చి 29:** చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి హరీష్ (మాజీ ఎంపీపీ)ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పరిరక్షణకై నిర్వహించే "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" యాత్ర మండల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల, అంబేద్కర్ పట్ల కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షా సహా బిజెపి నాయకులు వ్యవహరిస్తున్న తీరుపై నిరసనగా కాంగ్రెస్ అగ్ర నాయకత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రతీ గడపగడపకి ఇట్టి విషయాన్ని తీసుకెళ్లి దేశాన్ని ముక్కలు చేయాలన్న ఆలోచన బిజెపి నాయకుల ఆలోచన విధానాన్ని, వారు దేశ భద్రతపై చేస్తున్న అంతర్గత దాడిని వివరించాలన్నారు. మండల కాంగ్రెస్ నేతలు,ప్రజాప్రతినిధులు ఇట్టి పాదయాత్రలో పాల్గొని రాబోవు రోజుల్లో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కోరారులి.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి హరీష్ (మాజీ ఎంపీపీ)కరీంనగర్ జిల్లా బీసీ సెల్అధ్యక్షుడు పులి ఆంజనేయులు జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి మాజీ సర్పంచ్ కోల రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్ మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మరవేణి తిరుపతి ex AMC చైర్మన్ ఎలుకపల్లి లచయ్య యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనుపురం పర్శంగౌడ్ శ్యామ్ సుందర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు తోట రవి కర్ణ శీను లచ్చయ్య కనకయ్య సీనియర్ నాయకులు రేణికుంట బాపురాజు కోరే గట్టయ్య స్వామి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మత సామరస్యానికి నిదర్శనం ఇఫ్తార్: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి






**హనుమకొండ, మార్చి 29:** ఐకమత్యానికి, మతసామరస్యానికి ప్రతికగా ఇఫ్తార్ విందులు దోహదం చేస్తాయని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా టీ ఎన్ జీ ఓస్ యూనియన్ అధ్యక్షులు జిల్లా జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో టీ ఎన్ జీ ఓస్ భవన్ లో ఇఫ్తార్ పార్టీ ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్,జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ హాజరైనారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మత సామరస్యానికి నిదర్శనంగా ఇఫ్తార్ విందులు నిలుస్తున్నాయి అని,ప్రజలందరికీ అల్లా ఆశీసులు నిండుగా ఉంటాయి అని పేర్కొన్నారు. కటోర నియమాలతో రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు చేపడతారని వారందరూ అల్లా ఆశీస్సులతో సుఖ సంతోషాలు ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.ఇఫ్తార్ విందుల్లో ఆత్మీయత, సోదర భావాలు వెల్లి విరుస్తాయని పేర్కొన్నారు.ధార్మిక చింతనాకు, దైవ చింతనకు, క్రమశిక్షణకు, దాతృత్వానికి రమదాన్ నెల ఆలవాలం అవుతుంది అని అన్నారు.ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన టీ ఎన్ జీ ఓస్ యూనియన్ నేతలను అభినందించారు. మారం జగదీశ్వర్ మాట్లాడుతూ.. టీ ఎన్ జీ ఓస్ యూనియన్ ఆధ్వర్యంలో అన్ని పండుగలు సోదర భావంతో జరుపుకుంటు న్నామని పేర్కొన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందులు వేదికగా నిలుస్తున్నాయని అన్నారు.పండుగలు మన జీవన స్రవంతిలో భాగమై మన జాతీయతకు, సంస్కృతి వికాసానికి దోహదం చేస్తూ ఉంటాయి అని అన్నారు. క్రమశిక్షణ, దాతృత్వం,ధార్మిక చింతనాల కలయికే రమదాన్ మాసం విశిష్ఠత అని అన్నారు.ఉద్యోగీయందరికి రమదాన్ మరియు ఉగాది శుభాకాంక్షలు తెలియచేశారు.ఆకుల రాజేందర్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో అల్లాపై విశ్వాసంతో నిరంతరం మౌనంగా ధ్యానం చేసే వారికి మనోబలం సిద్ధిస్తుందని పేర్కొంటూ నిత్యం చేసే దివ్య ఖురాన్ పారాయణంతో మంచి చెడుల వ్యత్యాసం తెలిసి వస్తుంది అని పేర్కొన్నారు. ఈ సమయంలో దానధర్మాలు చేయడం, ఉపవాస దీక్ష చేయడం తోపాటు విశ్వశాంతికి ప్రతి ఒక్కరూ కృషి చేస్తారు అని పేర్కొన్నారు.ఇఫ్తార్ విందుల్లో ఆత్మీయత, సహృద్భావము వెల్లివిరుస్తున్నాయని అన్నారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజిత్ ఖాన్ మాట్లాడుతూ అందరి సంతోషమే అల్లాకు ప్రితికరమని తెలుసుకోవడమే రంజాన్ పండుగ ఇచ్చే సందేశం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఆర్ సి ఎస్ స్టేట్ మెంబర్ ఈ వి శ్రీనివాస్ , టి ఎన్ జీ ఓస్ జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్ ,కోశాధికారి పనికేల రాజేష్, గౌరవ అధ్యక్షులు శ్యామ్ సుందర్, కేంద్ర సంఘం నేతలు సత్యనారాయణ గౌడ్, రాము నాయక్, మోయిస్, లక్ష్మీప్రసాద్, ఉమ్మడి జిల్లాల నేతలు గజ్జల రామ్ కిషన్, బురుగు రవి, ఖాజా,శ్రీనివాస్, పోలు రాజు, గాజే వేణుగోపాల్, చైతన్య, సర్వర్ హుస్సేన్ ,జిల్లా నేతలు సదానందం, సలీం, రాజమౌళి, రాజేష్ ఖన్నా,సురేష్, రామ్ ప్రసాద్,సురేష్, అజీమ్, భగవాన్ రెడ్డి,దశరథం,రాజేశ్వర్ రెడ్డి, రాజీవ్, అనూప్, ప్రణయ్,పృథ్వి,గౌతం, మెహబూబ్, హమీద్, రఫీ,ఆలీ,పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

- మైనార్టీ అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ
- ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలి
- ముస్లిమ్ సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు
- ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ



**హనుమకొండ, మార్చి 29 :** మైనార్టీల సంక్షేమ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వరంగల్ ఎల్ బి నగర్ లోని ఏ1 ఫంక్షన్ హాల్ లో శనివారం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో మంత్రితో పాటు మాజీ ఎం ఎల్ సి కొండ మురళీధర్ రావు, నగర మేయర్ గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖోస్రో పాషా, తదితరులు పాల్గొన్నారు. శనివారం సాయంత్రం ముస్లింలతో కలిసి మంత్రి కొండా సురేఖ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ముందుగా ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లింలకు పండ్లు తినిపించి ఉపవాస దీక్షలను విరమింపజేశారు. అనంతరం మంత్రి కొండ సురేఖ ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం సోదరులను అన్ని రంగాల్లో రాణించడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించారని, ముఖ్యంగా పలు రంగంలో ప్రతిభ చాటిన యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ముస్లిం మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని, ప్రభుత్వం కలిపిస్తున్న అవకాశాలను అన్ని వర్గాల ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముస్లింలకు రంజాన్ పండుగ ఎంతో పవిత్రమైనదని, నెల రోజులపాటు ఉపవాస దీక్షలు చేయడం చెప్పుకోదగ్గ విషయమని కొనియాడారు. మాజీ ఎం ఎల్ సి కొండ మురళీధర్ రావు, నగర మేయర్ గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, రాష్ట్ర హజ్ కమిటీ.చైర్మన్ ఖోస్రో పాషా ప్రసంగించిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఫుర్ ఖాన్, కావేటి కవిత, సునీల్ జోషి, పోశాల పద్మ, మరిపల్ల రవి, చింతాకుల అనిల్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రమేష్, డి పి ఆర్ ఓ ఆయూబ్ అలీ ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు, ముస్లిం పురుషులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఒవైసీసహా ఎవరు అడ్డుపడ్డా వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆగదు

**● అతి త్వరలోనే పార్లమెంట్ ఆమోదించడం తథ్యం. ● మజ్లిస్ దేశద్రోహ పార్టీ.. ● మతం కోణంలో అడ్డుకుంటే ప్రజలే తిరగబడతారు. ● దేశం కోసం కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు వెనుకాడబోం. ● దేశ ప్రజలను, ఆస్తిపాస్తులను కాపాడాల్సిన బాధ్యత మాపై ఉంది. ● కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్.... ● కరీంనగర్‌లో బండి సంజయ్ ను సన్మానించిన న్యాయవాదులు. ● న్యాయవాదుల కాన్ఫరెన్స్ హాలు కోసం రూ.50 లక్షలిస్తానని హామీ.**





**కరీంనగర్,మార్చ్29:** భారత రాజ్యాంగానికి భవిష్యత్‌లో ఆర్ఎస్ఎస్ భావజాలంతోనే ముప్పు పొంచి ఉందంటూ మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. మజ్లిస్ పార్టీయే అసలైన దేశద్రోహ పార్టీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం జాతీయవాద భావజాలంతో పనిచేస్తోందన్నారు. వక్ఫ్ బోర్డు బిల్లు పై దేశవ్యాప్తంగా మద్దతు లభిస్తోందన్నారు. ఒవైసీసహా కుహానా లౌకిక వాదులు ఎంత అడ్డుకున్నా పార్లమెంట్ లో అతి త్వరలోనే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ఆమోదం పొందుతుందని స్పష్టం చేశారు. దేశం ప్రజల కోసం మోదీ ప్రభుత్వం మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు వెనుకాడబోదని ఉద్ఘాటించారు. ఈరోజు కరీంనగర్ లోని జిల్లా కోర్టు కాంప్లెక్స్ లోని న్యాయవాదుల డిజిటల్ లైబ్రరీ కోసం బండి సంజయ్ రూ.15 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులంతా బండి సంజయ్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజ్ కుమార్, కార్యదర్శి బేతి మహేందర్, బాస సత్యనారాయణ, కోమాల ఆంజనేయులు తదితరులు హాజరై ప్రసంగించారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ ఏమన్నారంటే...ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేసి కేసులు ఎదుర్కొన్న. 109 కేసులు నాపై ఉన్నాయి. పలుమార్లు జైలుకు పోయిన. ప్రతిసారి నన్ను కాపాడుతోంది న్యాయవాదులే. వారి సంక్షేమం కోసం అన్ని విధాలా సహకరిస్తా. న్యాయవాదుల కాన్ఫరెన్స్ కోసం సీఎస్సార్ ఫండ్స్ నుండి మరో రూ.50 లక్షల సాయం చేసేందుకు నావంతు క్రుషి చేస్తా..వక్ఫ్ బోర్డు బిల్లు పై మజ్లిస్ నేత ఒవైసీ అడ్డగోలుగా మాట్లాడుతున్నడు. దేశమంతా వక్ఫ్ బోర్డు బిల్లుకు మద్దతు పలుకుతున్నరు. ఒవైసీలాంటి ఎంత మంది వచ్చినా వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆగదు. పార్లమెంట్ లో ఆమోదించి తీరుతాం.ఈ దేశ ప్రజల ఆస్తిపాస్తులు కాపాడాల్సిన బాధ్యత మాపై ఉంది. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై అందరి అభిప్రాయాలు తీసుకున్నాం. దేశమంతా తిరిగి అభిప్రాయాలను సేకరించాం. పార్లమెంట్ సంఘం సమావేశమై నివేదిక కూడా సమర్పించింది. అతి త్వరలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం పొందడం తథ్యం. మతం కోణంలో ఆలోచించి దీనిని అడ్డుకోవడం సరికాదు. అలాంటి వారిపై ప్రజలు తిరగబడే ప్రమాదం ఉంది.వక్ఫ్ బోర్డు పేరు తీరుతో పేదలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో నాకు తెలుసు. ఈ కరీంనగర్ లోనే ఓ పేద వ్యక్తి తరతరాల నుండి ఇంటిని నిర్మించు కున్నరు. వాళ్ల తాత, ముత్తాతలు ఆ ఇంట్లోనే ఉంటున్నారు. కానీ వక్ఫ్ బోర్డు స్థలమని చెప్పి అనుమతులన్నీ రద్దు చేసి ఇబ్బంది పాల్జేశారు. ఇలాంటివి దేశవ్యాప్తంగా ఉన్నాయి.అందుకే దేశ ప్రజలను, ఆస్తిపాస్తులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సవరణ బిల్లు రూపొందించాం.దీనిని మతం కోణంలో చూపి రెచ్చగొట్టాలని కుహానా లౌకిక వాదులు చూస్తున్నారు. ఒవైసీ సహా కుహానా లౌకిక వాదులు ఎవరు అడ్డుకున్నా ఈ బిల్లు ఆగదు. దేశ శ్రేయస్సు కోసం మోదీ ప్రభుత్వం మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధంగా ఉంది.



## రాష్ట్ర,నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**హనుమకొండ, మార్చి 29:** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు వారి సంప్రదాయాలకు ప్రతిరూపమైన ఉగాది సందర్భంగా శ్రీ విశ్వావసు నామ సంవత్సరం అంత శోభయమానంగ విరిజిల్లాలని ఆకాంక్షించారు. షడ్రుచుల ఉగాది పచ్చడితో ప్రారంభమయ్యే శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో ప్రతి ఇంట్లో ఆయురోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు నిండాలని, రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి సాధించి సుబిక్షంగా ఉండాలని, పల్లెలు, పట్టణాలు కళకళలాడాలని అన్నారు. ఈ సంవత్సరం అన్నిరంగాల్లో పురోభివృద్ధిని సాదించాలని, వర్షాలు సమృద్ధిగా కురువాలని, రైతులు ఆనందంతో పాడి పంటలతో వర్ధిల్లాలని అన్నారు. ఈ విశ్వావసు నామ సంవత్సరంలో అన్నింటా శుభం జరగాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. ఈ కొత్త సంవత్సర పర్వదినం అందరి కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపాలని కోరుకున్నారు. రానున్న నూతన సంవత్సరంలో దేవాదులను పూర్తి చేసి నియోజకవర్గంలోని ప్రతీ గ్రామానికి, ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహకారంతో మరిన్ని ఎక్కువ నిధులు మంజూరు తీసుకువచ్చే విధంగా ప్రయత్నిస్తానని అన్నారు.

# కగార్ పేరుతో జరుగుతున్న హత్యలను వెంటనే ఆపాలి

**● సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రభాకర్ డిమాండ్. ● నిర్మల్‌లో పీఓడబ్ల్యూ(విముక్తి) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన 115 వ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం. ● పి.సునిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి చిట్టిబాబు.**





**నిర్మల్, మార్చి 29 :** మార్చి 1 నుండి 30 వరకు రెండు తెలుగు రాష్ట్రాలల్లో మార్చి-8, 115 వ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించండనిప్రగతిశీల మహిళా సంఘం(పీఓడబ్ల్యూ-విముక్తి) ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల కమిటీలు సంయుక్తంగా ఇచ్చిన పిలుపులో బాగంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని టి.ఎన్.జీ.భవన్లో ఘనంగా నిర్వహించారు. బీడి కార్మిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్న కార్యక్రమంలో సంఘం నాయకురాలు పి.సునిత అధ్యక్షతన 2025, మార్చి-29, శనివారం రోజున జరిగిన కార్యక్రమానికి సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రభాకర్ పాల్గొని ప్రసంగించారు. ఆపరేషన్ కగార్ పేరుతో మధ్య భారతదేశంలో జరుగుతున్న హత్యలను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఆకశంలో సగం, మానవ జాతిలో సగ బాగమైన మహిళలు అన్నిరకాల అసమానతలు, దోపిడీ, పీడన, అణిచివేత, వివక్షతలను నేటికీ ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గత సంవత్సర కాలంగా 300 మందికి పైగా సామాన్య ఆదివాసి మహిళలను, పిల్లలను, యువకులను పొట్టనపెట్టుకుందని, సుమారు 400 మందికి పైగా మావోయిస్టులను కేంద్ర సైనిక బలగాలు ఎన్ కౌంటర్ పేరుతో హతమార్చారని ఆరోపించారు. గిరిజనుల పాదాల క్రింద ఉన్న అటవి భూములలో అపారమైన సంపదలు ఉన్నాయని, వాటిని బడా కార్పొరేట్ శక్తుల దోపిడీకి గురికాకుండా ప్రాణాలను ఫణంగా పెట్టి కాపాడుకొంటున్న ఆదివాసి గిరిజన ప్రజలను మావోయిస్టులుగా ముద్రవేసి, వారిని అడవి నుండి బలవంతంగా గెంటివేసే కుట్రలో బాగంగానే అంతిమ యుద్ధం పేరుతో జరుపుతున్న సామూహిక అత్యచారాలు, హత్యలను తీవ్రంగా ఖండించారు. 115 వ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినాన్ని పురస్కరించుకుని ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా సంఘటితంగా ఆదివాసుల జీవించే హక్కుకై పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశంలోని మహిళల కట్టు, బొట్టు ఆచారాలతో పాటు ఆట, పాట, పని, చదువు, ఉద్యోగాల విషయాల్లో చులకన చేయబడుతున్నారని తెలంగాణ రైతు-కూలీ సంఘం రాష్ట్ర కన్వీనర్ నకిరేకంటి చిట్టిబాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిం చారు. సామ్రాజ్యవాద విష సంస్కృతిలో బాగంగా మార్కెట్లో సరుకుగా చూసే ప్రపంచ సుందరిమణుల అందాల పోటీలు హైదరాబాద్ లో నిర్వహించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. యావత్ శ్రామిక మహిళాలోకం పురుషాధిక్యత, కుటుంబ హింసకు వ్యతిరేకంగా హక్కుల సాధన, స్త్రీ స్వేచ్ఛ, స్త్రీ పురుష సమానత్వం, సమానవేతనం కోసం పోరాడుతూనే స్త్రీలపై బానిసత్వాన్ని రుద్దే బ్రాహ్మణీయ మనువాద పితృస్వామ్యంపై సంఘటితంగా ఉద్యమించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐ.ఎఫ్.టి.యు.- (ఇఫ్టూ)) రాష్ట్ర అధ్యకుడు ఎన్. సుదాకర్ కోరారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న అప్రజాస్వామిక, ప్రజావ్యతిరే విధానాల మూలంగా పురుషులతో పాటు స్త్రీలు కూడ ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో వెనుకబడి, కనీస జీవన ప్రమాణాలకు దూరం అవుతున్న నేపథ్యంలో మౌనాన్ని వీడి, దోపిడీ, పీడన, అణిచివేతకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పీఓడబ్ల్యూ-బీడి కార్మిక మహిళా సంఘం సిహెచ్ కళక్క సూచించారు. మణిపూర్, హర్యాన, గుజరాత్, ఢిల్లీ, ఉత్తర, మద్య ప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో రాజ్యా అణిచివేతలో బాగంగా మహిళలపై జరుగుతున్న హత్యలు, సామూహిక అత్యాచారాలకు వ్యతిరేకంగా శ్రామిక మహిళలు వర్గపోరాటాలలో బాగస్వామ్యం కావాలని కె. సంజీవ్ విజ్ఞప్తి చేశారు. బీడి కార్మిక హక్కుల పరిరక్షణకు, కరువు భత్యం, బోనస్, పెన్షన్లు, మెరుగైన వేతనాలు, ఉచిత వైద్యం తదితర సమస్యలపై సంఘటితంగా ఉద్యమించాలని ఇఫ్టూ జాతీయ కన్వీనర్ షేక్ షావలి పిలుపునిచ్చారు.ప్రజల ప్రజాస్వామ్య హక్కులతో పాటు బలమైన విప్లవ శ్రామిక మహిళా పోరాట నిర్మాణానికై కృషి చేయవలసిందిగా పీఓడబ్ల్యూ(విముక్తి)జాతీయ కన్వీనర్ సంపంగి పద్మ కోరారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రకు నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం....





**కరీంనగర్,మార్చ్29:** జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రకు సంబంధించి కరీంనగర్ నియోజక వర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం ఇందిరా గార్డెన్ లో జరిగింది.ఈ సమావేశం సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అసెంబ్లీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్,గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం,జిల్లా కోఆర్డి నేటర్ రుద్ర సంతోష్, అసెంబ్లీ కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్,వైద్యుల అంజన్ కుమార్,ఎస్సీ ఎస్టీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, శ్రవణ్ నాయక్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ విలాస్ రెడ్డి, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మండల అధ్యక్షులు రాంరెడ్డి,స్వామి గౌడ్‌లు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని గౌరవించని వారికి దేశాన్ని పాలించే అర్హత లేదు

**● మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

**మానకొండూర్,మార్చి29:** మహనీయులను, రాజ్యాంగాన్ని గౌరవించని పార్టీలకు దేశాన్ని పాలించే అర్హత లేదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మహనీయులను అవమానపర్చేలా వ్యాఖ్యలు చేస్తున్న బీజేపీకి వ్యతిరేకంగా' జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' పేరిట చేపట్టిన దేశవ్యాప్త ప్రచారోద్యమంలో భాగంగా శనివారం ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన నియోజవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తల సమావేశానికి ఆయన అధ్యక్షతవహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షాను దేశ ప్రజలు క్షమించరన్నారు. మహనీయుల చరిత్రను మరుగునపర్చాలనే కుట్రలో భాగంగానే వారిపై అవమానకర వ్యాఖ్యలు చేస్తున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. పార్లమెంట్ వేదికగా అమిత్ షా మహాత్మాగాంధీపై చేసిన అనుచిత వ్యాఖ్యలు దేనికి సూచిక అని ఆయన సూటిగా ప్రశ్నించారు. అమిత్ షా వ్యాఖ్యలను తప్పుపట్టకుండా ప్రధాని నరేంద్ర మోడీ సహా ఆ పార్టీ ఎంపీలంతా మౌనం దాల్చడంతో షా వ్యాఖ్యలను భారతీయ జనతా పార్టీ సమర్థించినట్టుగా తేటతెల్లమైందని ఆయన పేర్కొన్నారు. మహనీయులను అవమానించే వారికి, రాజ్యాంగాన్ని కించపర్చే వారికి దేశాన్ని పాల్పించే అర్హత లేదన్నారు. మహనీయులపై సాగిస్తున్న కుట్రపూరిత వైఖరిని ప్రజల్లో ఎండగట్టాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. మానకొండూర్ నియోజకవర్గం వ్యాప్తంగా 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' పేరిట ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, పార్టీశ్రేణులంతా భాగస్వాములైన బీజేపీ తీరును గండగడుతూ ప్రజలను జాగృతపర్చాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. అదే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. పథకాల అమలు విషయంలో ప్రతిపక్షాలు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, ఈ నేపథ్యంలో ప్రజలకు వాస్తవాలను వివరిస్తూ వారి సందేహాలను నివృత్తి చేయాలని కోరారు. ప్రజలకు అందుబాటు వారి సమస్య పరిష్కారానికి పాటుపడినప్పుడు వారి మన్ననలు పొందగలుగుతా మని, మనం అందుబాటు లేకుంటే ప్రజలను మనల్ని మర్చిపోతారన్నారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూనే పార్టీ బలోపేతానికి పాటుపడాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, నందగిరి రవీంద్రచారి, గోపగోని బసవయ్య గౌడ్, ముస్కు ఉపేందర్ రెడ్డి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, సిరాజ్ హుస్సేన్, మద్రి ఓదెలు యాదవ్, పులి కృష్ణ,ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఊట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్, పసుల వెంకటి, ఉప్పుగల్ల మల్లారెడ్డి, జెల్ల ప్రభాకర్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, దేవేంద్ర, సత్యారెడ్డి, ఎల్లందుల ప్రసాద్, ఎం రాజేశం, తాట్ల వీరేశం, సురేందర్, పాశం రాజేందర్ రెడ్డి, హన్మంతరెడ్డి, నారాయణరెడ్డి, మీస సత్యనారాయణ, సాయిరి దేవయ్య, అంజిత్ రావు, రామిడి తిరుపతి, సందీప్ కుమార్, బండిపల్లి రాజు, శ్రీనివాస్ రెడ్డి, బండారు రమేశ్, మాచర్ల ఆంజనేయులు, పోలు రమేశ్, రాము, తమ్మనవేణి రమేశ్ కుమార్ యాదవ్,కోంద్ర సురేష్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.



## మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు...జంగిటి విద్యానాథ్



**బచ్చన్నపేట మార్చ్29:** కాంగ్రెస్ పార్టీ మండ ల సీనియర్ నాయకుడు జంగిటి విద్యానాథ్ బచ్చన్నపేట మండల ప్రజలకు నూతన సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు వారి పండుగలు ఉగాది పండుగతోనే మొదలవుతాయని శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ మండల ప్రజలందరి జీవితంలో కొత్త వెలుగులు నింపాలని, ప్రజల జీవితాల్లో విజయాలు, సంపదలు, సంతృప్తి సమృద్ధిగా సమకూరాలని, యువత కొత్త ఆశయాలు, ఆలోచనలతో ముందుకు సాగాలని, ఆకాంక్షించారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# విశ్వావసు ఉగాదికి స్వాగతం !








యుగం ఆరంభం కనుక ఉగాది అన్న అనర్థంలో కొత్త సంవత్సరానికి ఉగాది అని పిలుచుకోవడం పరిపాటి అయ్యింది. మన తిథి, వార, నక్షత్రాలు, గణాలు అన్నీ కూడా ఉగాదితోనే మొదలవుతాయి. అందుకే తెలుగువారికి ఉగాది చాలా ప్రత్యేకమైన పండగ అని చెప్పవచ్చు. చైత్రశుక్ల పాడ్యమినాడు విశాలవిశ్వాన్ని బ్రహ్మదేవుడు సృష్టించాడు కనుక సృష్టి ఆరంభించిన సంకేతంగా ఉగాది జరుపుకుంటామని అంటారు. ఈ విశ్వావసునామ సవంత్సరం.మొత్తంగా 60 వసంతాలు ఉంటాయి. ప్రభవతో మొదలై 60 ఏళ్ల తర్వాత మళ్లీ ప్రభవ వస్తుంది. ప్రస్తుతం మనం విశ్వావసులోకి ప్రవేశిస్తున్నాం. ఉగాది అంటే యుగారంభం అని పురాణ ప్రవచనం. మనకు కొత్త వత్సరం ఉగాదితోనే ప్రారంభం అవుతుంది. బ్రహ్మదేవుడు ఇదే రోజున విశ్వాన్ని సృష్టించాడని పురాణోక్తి. భారతీయ సంప్రదాయం ప్రకారం చైత్ర శుక్ల పాడ్యమి నాడు.. అంటే ఉగాది రోజున సృష్టి జరిగిందని పురాణ ఐతిహ్యం. వేదాలను హరించిన సోమకుని వధించి మత్స్యావ తారి యైన విష్ణువు వేదాలను బ్రహ్మకు అప్పగించిన శుభతరుణ పురస్కారంగా విష్ణువు ప్రీత్యర్థం 'ఉగాది' ఆచరణలోకి వచ్చిందన్న పురాణ ప్రచారం కూడా ఉంది. ఏది ఏమైనా జడప్రాయమైన జగత్తులో చైతన్యాన్ని రగిలించి మానవాళిలో నూతనాశయాలను అంకురింప చేసే శుభదినం ఉగాదిని చూడాలి. శిశిర ఋతువు ఆకురాలు కాలం. శిశిరం తరువాత వసంతం వస్తుంది. చెట్లు చిగుర్చి ప్రకృతి శోభాయమానంగా వుంటుంది. కోయిలలు కుహూకుహూ అని పాడుతాయి.ఉగాది రోజు నుండే తెలుగు సంవత్సరం మొదల వుతుంది కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగ. ఉగాది అని చెప్పాలి. ఉగాది రోజున కొత్తగా పనులు ప్రారంభించుట పరిపాటి. అయితే ద్వాదశ రాసులు ఎలా ఉన్నా ఉగాది నుంచి అంతా మంచే జరుగాలని కోరుకుంటూ ముందుకు సాగడం ఆనవాయితీగా వస్తోంది. చైత్ర శుక్ల పాడ్యమి రోజున బ్రహ్మదేవుడు తన సృష్టి ముగించాడనీ, అదే యుగారంభమనీ చెబుతారు. అయితే, ఆ రోజునే సృష్టి ప్రారంభమయిందనీ అందుకే ఆ రోజు యుగాదిగా పరిగణన పొందిందనీ అంటారు. ఉగస్య ఆది అనేదే ఉగాది. ఉగ అనగా నక్షత్ర గమనం.జన్మ ఆయుష్షు అని అర్థాలు. వీటికి 'ఆది' అనగా మొదలు ఉగాది. అనగా ప్రపంచం జన్మ ఆయుష్షులకు మొదటిరోజు కనుక ఉగాది అయింది. ఇంకొకవిధంగా చెప్పాలంటే, 'యుగం' అనగా రెండు లేక జంట అని కూడా అర్ధం. ఉత్తరాయణ, దక్షిణాయనములనబడే ఆయన ద్వయ సంయుతం యుగం సంవత్సరం కాగా, ఆ యుగానికి ఆది యుగాది అయింది. అదే సంవత్సరాది. ఉగాది వసంతాలకు గల అవినాభావ సంబంధం, సూర్యునికి సకల ఋతువులకు ప్రాతః సాయంకాలాది త్రికాలములకు ఉషాదేవత యే మాతృస్వరూపం. ఆ రోజున ప్రాతః కాలమున లేచి ఇళ్లు, వాకిళ్లు, శుభ్ర పరచుకుంటారు. ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టి అలంక రిస్తారు. తలంటి స్నానం చేసి, కొత్త బట్టలు ధరించి, ఉగాది పచ్చడితో దినచర్య ప్రారంభిస్తారు. ఉగాది పచ్చడి ఈ పండుగకు ప్రత్యేకమైంది. షడ్రుచుల సమ్మేళనం. తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు అనే ఆరు రుచులు కలసిన ఉగాది పచ్చడి తెలుగువారికి ప్రత్యేకం. సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుంది.. విశ్వావసు నామ సంవత్సరం ఆదివారం నాడు వస్తోంది. కాబట్టి రాజు సూర్యుడుగా పరిగణించాలి. సూర్యుడు మేషరాశిలోకి సంక్రమించే వారాన్ని బట్టి మంత్రిని, సింహరాశిలోకి ప్రవేశించే వారం ఆధారంగా సేనాధిపతిని, కర్కాటక సంక్రమణం చేసే వారాన్ని బట్టి సస్యాధిపతిని, ధనూరాశిలోకి వచ్చే వారం ఆధారంగా ధాన్యాధిపతిని, మిథున సంక్రమణ జరిగే వారాధిపతిని అర్ఘాధిపతిగా, తులలో ప్రవేశించే రోజును బట్టి రసాధిపతిని, మకరరాశిలో ప్రవేశించే వారం ఆధారంగా నీరసాధిపతిని.. ఇలా నవ నాయకులను నిర్ణయిస్తారు. సూర్యుడు.. ఆరుద్ర నక్షత్రంలోకి ప్రవేశించే వారం అధిపతి ఆధారంగా మేఘాధిపతిని నిర్ణయిస్తారు. నవనాయకులను బట్టి.. సంవత్సర ఫలితాలను పంచాగకర్తలు అంచనా వేస్తారు. సంవత్సరాది ఏ వారం వస్తుందో.. ఆ వారానికి అధిపతిని రాజుగా నిర్ణయిస్తారు. రాజు, మంత్రి, సేనాధిపతి పరిపాలనను నిర్ణయిస్తారు. సస్యాధిపతిని బట్టి వర్షపాతం, ధాన్యాధిపతిని బట్టి ధాన్యవృద్ధి, అర్ఘాధిపతిని ఆధారంగా నవ్వులు, మినుములు మొదలైన వాటి దిగుబడి, మేఘాధిపతి ఆధారంగా వర్షాలు, పంటలు ధరలు, రసాధిపతిని బట్టి పులుపు, చేదు మొదలైన పదార్థాల ధరల హెచ్చుతగ్గులు నిర్ణయిస్తారు. ఉగాది అంటేనే రానున్నకాలానికి విషయాలు తెలుసుకునే అవకాశం ఉంటుంది. కాలచక్ర పరిభ్రమణం ఆధారంగా నవనాయకుల నిర్ణయం జరుగుతుంది. ఆ విశేషాలను జ్యోతిషశాస్త్రం తెలియ జేస్తుంది. ప్రతి సంవత్సరానికీ రాజు, మంత్రి, సేనాధిపతి, సస్యాధిపతి, ధాన్యాధిపతి, అర్ఘ్యాధిపతి, మేఘాధిపతి, రసాధిపతి, నీరసాధిపతి అని తొమ్మిదిమంది నాయకులు ఉంటారు. వీరినే నవనాయకులు అంటారు. ఇక ఇళ్లలో కూడా పంచాంగానికి పూజలు చేయడం కూడా ఆనవాయితీగానే వస్తోంది. చంద్రుడి నక్షత్ర యోగాన్ని అనుసరించి చాంద్రమానం, సూర్య సంక్రమణాల ప్రకారం సౌరమానం, గురూదయాన్ని ఆధారంగా చేసుకొని బార్హస్పత్య మానం లెక్కిస్తారు. ఎవరి పరంపరాగతమైన, ప్రాంతాను సౌర మానాలు వారికి ప్రమాణాలు. ఇందులో వైరుధ్యాలేమీ లేవు. గణనలో విభిన్నత్వం ఉన్నా ఫలాల్లో, పంచాంగాల పద్ధతుల్లో పెద్దగా భేదమేదీ ఉండదు. ఈ పండగ రోజంతా కొత్త వాతావరణం స్ఫురిస్తూ ఉంటుంది. నూతనశోభ సర్వత్రా వెల్లి విరుస్తుంది. ప్రకృతిలోని చెట్టు, పుట్ట అంతా ఆనంద మయంగా, ఆహ్లాదకరంగా కనిపిస్తుంది. అలాంటి శుభవేళ మానవాళి అంతా ప్రకృతి పులకింతకు అనుగుణంగా మధురానుభూతులను పరస్పరం పంచుకోవాలన్న ఓ మహత్తర సమసమాజ స్థాపన లక్ష్యం ఉగాది పండగ వెనుక దాగి ఉంది. శాలివాహన చక్రవర్తి చైత్రశుక్లపాడ్యమి నాడే పట్టాభి షిక్తుడై తన శౌర్యపరాక్రమాలతో శాలివాహన యుగకర్తగా భాసిల్లిన కారణాన ఆ యోధాగ్రని స్మృత్యర్థం ఉగాది ఆచరింపబడుతుందని చారిత్రక వృత్తాంతం.

# వసుధైక కుటుంబానికి ప్రతీక భూటాన్



అది భూటాన్ దేశం. పర్వతాలు, కొండలతో కూడిన సుందర మైన దేశం. లోతైన లోయలు, ఆకాశాన్ని తాకే పైన్ వృక్షాలు, స్వచ్ఛందంగా ప్రవహించే నదీనదాలు, రంగురంగుల పూలు, రకరకాల పక్షులు. అంతకన్నా మౌనంగా పలకరించే మనసు కలిగిన మనుషులు, ఇంకా ఎన్నో విశేషాలు ఆ దేశం నిండా మనకు కనపడతాయి. వినపడతాయి. ఆ దేశంలో మానవతా విలువలు ప్రతి ప్రదేశంలో, ప్రతి మదిలో దర్శనమిస్తాయి. అటువంటి ప్రదేశమే భూటాన్ రాజధాని థింపూ నగరంలో ఉన్న కింగ్ మెమోరియల్. అది ఆ దేశంలోని మత సాంప్రదాయాలకు నెలవు. అది భూటాన్ మూడో రాజు జిగ్నేదొర్జి వాంగ్ చుక్ స్మారకార్థం ఆయన తల్లి పుంట్సో చోడన్ నిర్మించిన కట్టడం.దీనిని టిబెటన్ ఆర్కిటెక్చర్ సాంప్రదాయంలో నిర్మించారు. దీని నిర్మాణ కౌశలం చాలా ఆకర్షణీయంగా ఉంటుంది. వీటన్నిటి కన్నా మించి, ఈ ప్రదేశానికి మరొక ప్రత్యేకత ఉన్నది. ఇది మానవత కొలువుండే పవిత్ర ప్రదేశం. దీనిని నేను మొదటి సారిగా చూసినపుడు మతం, ఇతర సాంప్రదాయాలు మాత్రమే అర్ధమయ్యాయి. కానీ అంతకన్నా మించి ఒక అద్భుతమైన మానవీయ ప్రదేశం అని తెలిసి ఇటువంటి ప్రదేశం మరెక్కడా నేను చూడకపోవడం ఆశ్చర్యంగా కనిపించింది.ఇక్కడ వందల మంది వృద్ధులు, ఉద్యోగ విరమణ చేసిన వాళ్ళు కనిపిస్తారు. దీనిని చూస్తే మనం అనాథలు అందరూ ఇక్కడ ఉంటారేమో అనే భ్రమ కలుగుతుంది. ఈ ప్రదేశాన్ని సందర్శించే పర్యటకులు ఇచ్చే దానాల కోసం ఇక్కడ ఉండే బిచ్చగాళ్లమో అనుకునే ప్రమాదమంది. ఈ దేశంలో బిచ్చగాళ్ళు అనే పదం లేదని తెలిసిన తర్వాత దీని గురించి తెలుసుకోవాలనే ఉత్సాహం పెరిగింది.ఇది మూడవ రాజు స్మారకార్థం ఏర్పడిన కట్టడం. అయితే ఇది ఒక విశేషమై కలయికకు కేంద్రమైంది. ఇక్కడ చేరుతున్న వృద్ధులు, ఇతర పెద్దలు దిక్కులేని అనాథలు కాదు. అందరూ చాలా సంతోషంగా కుటుంబాలతో ఉంటున్న వాళ్ళు. కుటుంబంలోని వాళ్ళు ఉద్యోగం చేసేవాళ్ళ కార్యాలయాలకు, దుకాణాలకు ఇతర పనులకు వెళుతూ ఇక్కడ వదిలి వెళుతుంటారు.దాదాపు అందరూ అటువంటే వాళ్ళే. పిల్లలు పాఠశాలలకు, కళాశాలలకు వెళు తుంటారు కదా. అందువల్ల వృద్ధులు ఒంటరిగా ఉండాల్సి వస్తుంది. ఆ వయసులో ఒంటరిగా ఉండడం మంచిదికాదని, ఏదైనా ఆరోగ్య సమస్య ఎదురైతే సహాయం కష్టం అవుతుందని భావించినట్టు ఉన్నారు. దీనితో నగర అధికారులు, పౌరులు అందరూ ఒక నిర్ణయానికి వచ్చి పెద్దలను, వృద్ధులను ఇక్కడ వెళు తుంటారు. ఇప్పుడు ఇది ఒక ఆధ్యాత్మిక కేంద్రం మాత్రమే కాకుండా, అందరు వృద్ధులు, పెద్దలు ఒక కుటుంబమైపోయారు. ఇంటి నుంచి వచ్చేటప్పుడు అందరూ తమ తమ తిండిని తెచ్చుకుంటారు. గుంపులుగా కలిసి సామూహిక భోజనాలు చేస్తుంటారు. మేము ఈ కేంద్రం సందర్శించినప్పుడు ఐదారుగురు కలిసి భోజనం చేస్తున్నారు. అందరూ 60పై బడిన వారే. అయితే అందులో ఒకరు 30 ఏళ్ళ వయస్సు ఉన్న యువతి కూడా ఉంది. ఆమెను పలకరించినప్పుడు “మా నాయనమ్మను తీసుకొచ్చాను. మిగతా పెద్దలైన మహిళలతో మాట్లాడానిపించి వచ్చాను.మా నాయనమ్మకు ఈ కేంద్రం ప్రవిత్ర దేవాలయం. ఇక్కడ వాళ్ళందరు కలిసి మెలిసి ఉంటుంటే, వాళ్ళు తమ వృద్ధాప్యాన్ని మరిచి పోతుంటారు “అంటూ సమాధానమిచ్చింది.” ఒకవేళ ఏదైనా అనారోగ్యం ఏర్పడితే, అది తగ్గేదాకా రావడం కష్టం. అప్పుడు వాళ్ళు తెగ బాధ పడిపోతుంటారు. ఇక్కడికి వచ్చిన తమ శారీరక బాధలన్ని మరిచిపోతారు అని తన సమాధానాన్ని పొడిగించింది. ఇక్కడ మహిళలే కాదు. మగవాళ్ళు కూడా ఉన్నారు. ఒకాయన రిటైర్డ్ హెడ్‌మాస్టర్. ఆయన పిల్లలు అందరూ మంచి ఉద్యోగాలలో ఉన్నారు. అయినా ఆయనకు ఇదే సాంత్వన చేకూర్చే కేంద్రం. సేద తీరే సౌధం. ఇట్లా ఒక్కొక్కరు ఒక్కొక్క కథ చెపుతుంటే ఎంతో సంతోషమనిపించింది.ఇక్కడ మరొక విషయం మననం చేసుకొవాలి. ఈ పార్క్‌లో ప్రభు త్వం తరపున కొం తమంది ఉద్యోగస్తు లు ఉంటారు. వీళ్ళందరి మీద ఒక కేర్‌టేక ర్ ఉంటారు. ఎవరికైనా అకస్మాత్తుగా ఆరోగ్య సమస్య తలెత్తితే వెంటనే అందరూ ఒక దగ్గర చేరి ఉపశమన చర్యలు చేస్తారు. ఒకవేళ తక్ష ణం ఆసుపత్రికి తీసుకెళ్ళాల్సివస్తే అందుబాటులో అంబులెన్స్ సిద్ధంగా ఉంటుంది. అక్కడ నలుగురైదుగురు ఒక కుటుంబం కాదు.. వందల మంది ఒకే కుటుంబం. అక్కడ నిజంగా వసుధైక కుటుంబానికి అసలు అర్థం కనిపించింది.భూటాన్ దేశానికి చాలా దేశాల నుంచి పర్యాటకులు వస్తుంటారు. అన్ని సుందర ప్రదేశాలను చూడడం ఒక ఎత్తైతే, కింగ్ మెమోరియల్ పార్క్‌ను చూడడం మరోఎత్తు. ఇక్కడ ఎతైన కొండలు, లోతైన లోయలు మాత్రమే కాదు, అంతకన్న విశాలమైన హృదయాలు కనిపిస్తాయి. ఆ గుండెల సవ్వడి వినిపిస్తుంది. ఇటువంటి అరుదైన సాంప్రదాయం కలిగిన భూటాన్ ఒక బౌద్ద దేశం. నూటికి 90 మంది బౌద్దాన్ని తమ ఆచరణ సాంప్రదాయంగా భావిస్తారు. గౌతమి బుద్దుని బోధనలు, గురు రింపో చే పద్మ సంభవ మార్గదర్శనం వారిని ఎల్లప్పుడు మంచి మనసులు కలిగిన గొప్ప మనుషులుగా నిలబెడుతున్నాయి. బౌద్ధంలో అన్ని విషయాలతో పాటు పిల్లలు, మహిళల, వృద్ధులు, గురువులకు ఒక ప్రత్యేక స్థాన మున్నది.గౌతమ బుద్ధుడు జీవించిన కాలంలో మగధ రాజు ఆజాత శత్రువు తన సమీపంలోని వైశాలిని ఆక్రమించుకోవడానికి పథకాలు రచించాడు. అయితే దీని విషయమై గౌతమ బుద్ధుని అభిప్రాయం తెలుసుకోవడానకి తన మంత్రి వస్సకారను పంపిచాడు.అప్పుడు గౌతమి బుద్ధుడు తన శిష్యుడు ఆనందునితో ఈ విషయం సంభాషించాడు. అందులో వైశాలి జనపదం అనుసరిస్తున్న ప్రజాస్వామ్య విధానాల ఆచరణతో పాటు, వృద్ధులు, మహిళలు, పిల్లలు, గురువులను వైశాలి జనపదం గౌరవంతో ప్రేమగా, బాధ్యతగా చూసుకుంటున్న విషయాన్ని వస్సకారకువివరించారు. అటువంటి ప్రజాస్వా మ్య విధానాలు, వృద్ధులను, మహిళలను, పిల్లలను, గురువులను తమ హృదయాలలో దాచుకుంటున్న సమాజాన్ని, రాజ్యాన్ని ఎవరూ జయించలేరని గౌతమ బుద్దుడు ప్రకటించారు. బౌద్ధంలో ఇటువంటి తాత్విక భావనలు ఉండడం వల్లే భూటాన్ దేశం ప్రత్యేక ఆలోచనలను కలిగి ఉన్నది.భూటాన్ దేశం జనాభా దాదాపు ఎనిబది లక్షలు మాత్రమే. అటువంటి అతి చిన్న దేశం ప్రపంచంలోని ఎనిమిది వందల కోట్లు జనాభా కలిగిన ప్రపంచానికి మార్గ నిర్దేశం చేసింది. భూటన్ దేశం ప్రతిపాదించిన ఒక ఆర్థిక సూత్రీకరణ ప్రపంచ మేధావులను అబ్బురపరిచింది. అంతే కాకుండా, భూటాన్ దేశ ఆలోచనలను అనుసరించే టట్టు ప్రపంచాన్ని ఒప్పించింది. 1972లో అప్పటి భూటన్ రాజు జిగ్మే వాంగ్ చుక్ దీనిని రూపొందించారు. పైన పేర్కొన్న పేరు కూడా ఆయన స్మారకార్థం పెట్టినదే. జిగ్మే వాంగ్ చుక్ ప్రతి పాదించిన సూత్రం హ్యాపినెస్ ఇండెక్స్. అప్పటివరకు దేశ అభివృద్ధిని కేవలం దేశ జాతీయోత్పత్తి ప్రాతిపదికగా నిర్ణయించే వాళ్ళు. ఇది యూరప్ దేశాల ప్రతిపాదన . మొదటిసారిగా 2005 సంవత్సరంలో ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజిమెంట్ హ్యాపినెస్ ఇండెక్స్ ఆధారంగా సర్వే చేపట్టింది. 2005 సంవత్సరంలో దీని మీద ఒక శ్వేతపత్రాన్ని విడుదల చేసింది. 2007 సంవత్సరంలో థాయిలాండ్ ప్రభుత్వం గ్రీన్ అండ్ హ్యాపినెస్ ఇండెక్స్‌ను విడుదల చేసింది. 2009 సంవత్సరంలో అమెరికా కూడా వెల్ బియింగ్ ఇండెక్స్” పేరుతో సర్వే చేసింది. 2010 సంవత్సరంలో కర్మ నేతృత్వంలో భూటాన్ ప్రభుత్వం భూటాన్ అధ్యయక సంస్థను నెలకొల్పి, ప్రత్యేక మైన సూచికలను రూపొందించింది. అంతిమంగా 2011 సంవత్సరంలో ఐక్యరాజ్య సమితి అంగీకరించి 2013 సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం హ్యాపినెస్ ఇండెక్స్ పేరుతో ఒక నివేదికను విడుదల చేస్తున్నది. ఇది ఒక ప్రత్యామ్నాయ మానవాభివృద్ధికి శ్రీకారం చుట్టింది. అటువంటి మానవాభివృద్ధి నమూనాను అందించిన భూటాన్‌ను అభినందించకుండా ఉండలేం.

-మల్లెపల్లి లక్ష్మయ్య దర్పణం



# మావోయిస్టులతో చర్చలే పరిష్కారం!

ఒక హక్కును మనం కోరుకోవాలంటే దానికి చట్టంలోనైనా సంప్రదాయంలోనైనా గుర్తింపు ఉండాలి. రెండింటిలోను లేని హక్కు మనకు కావాలంటే రెండింటినీ గుర్తించని వారి అండ కావాలి. (ఆ హక్కు ఇప్పటికున్న చట్టాన్నీ, సంప్రదాయాన్నీ దాటిపోయేది కావచ్చు. లేదా ఏ చట్టమూ ఏ సంప్రదాయమూ ఒప్పుకోజాలనిది కావచ్చు.) అంటారు మానవ హక్కుల నేత డాక్టర్ కే. బాలగోపాల్. ఇది మావోయిస్టులు, పాలకులు ఇరువర్గాలు పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశం. పౌర సమాజం సైతం ఆలోచించాల్సిన అంశం. ఇప్పుడు డాక్టర్ కే. బాలగోపాల్ విశ్లేషణ మరింత చర్చ జరుగాల్సిన సందర్భమిది. ఎందుకంటే క్రమంగా మావోయిస్టుల భావజాలానికి బహిరంగంగా ప్రజలు అండగా నిలిచే పరిస్థితి లేదు. మావోయిస్టులు కోరుకునే వ్యవస్థను ప్రజలు తమ హక్కుగా భావించే పరిస్థితి కూడా లేదు. ఇదే పాలకులకు వరంగా మారి చట్టంలోనూ సంప్రదాయంలోనూ లేని కొత్త హక్కు అన్నట్లుగా ఆపరేషన్ కగార్ పేరుతో ఈ దేశపౌరులపైనే ( మావోయిస్టులు కూడా మనుషులే, ఈదేశ పౌరులే అనే భావంతో చెప్తున్న మాట ఇది ) ఈ దేశ సైన్యంతో యుద్ధం చేయిస్తున్నారు. మరోవైపు తమ భావజాలాన్ని ప్రశ్నించినా లేదా ఏమాత్రం అభ్యుదయంగా ఆలోచించినా వారిని ప్రమాదకరంగా భావించి మేధావులు, జర్నలిస్టులు, రచయితలు, ప్రజాస్వామికవాదులు అనేక మందిపై, UAPA ఉపా, దేశద్రోహం చట్టం క్రింద అర్బన్ నక్సలైట్ల పేరుతో జైలుపాలు చేశారు. చేస్తూనే ఉన్నారు.



# ధోనీ ఖాతాలో సూపర్ రికార్డ్

చెపాక్ వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్?లో చెన్నై సూపర్ కింగ్స్ 50 పరుగుల తేడాతో ఓడింది. ఆర్సీబీ నిర్దేశించిన 197 పరుగుల లక్ష్య ఛేదనలో చెన్నై 146-8కే పరిమితమైంది. అయితే మ్యాచ్? ఓడినప్పటికీ చెన్నై ఇన్నింగ్స్?లో ధోనీ బ్యాటింగే హైలైట్. ఈ మ్యాచ్?లో 9వ స్థానంలో బరిలోకి దిగినా 30 పరుగులతో అజేయంగా నిలిచి ఆకట్టుకున్నాడు. ధనాధన్ షాట్లతో ధోనీ అలరిస్తుంటే ప్రేక్షకులు ఫుల్ ఎంజాయ్ చేశారు. ముఖ్యంగా చివర్లో ఓవర్లో 2 సిక్స్?లు, 1 ఫోర్?తో చెపాక్ స్టేడియాన్ని ఉర్రూతలూగించాడు. ఈ క్రమంలోనే ఐపీఎల్? కెరీర్?లో ఓ అరుదైన రికార్డ్? ఖాతాలో వేసుకున్నాడు. చెన్నై సూపర్ కింగ్స్? జట్టు తరఫున అత్యధిక పరుగులు బాదిన బ్యాటర్?గా మహీ రికార్డ్? కొట్టాడు. 26 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద అతడు ఈ ఘనత సాధించాడు. ఈ క్రమంలోనే సీఎస్కే మాజీ ప్లేయర్ సురేశ్ రైనా (4687 పరుగులు)ను ధోనీ అధిగమించాడు. ఇప్పటివరకు చెన్నై తరఫున 204 ఇన్నింగ్స్?ల్లో ధోనీ 4699 పరుగులు చేశాడు. కాగా, ఐపీఎల్? కెరీర్?లో 9వ ప్లేస్?లో బ్యాటింగ్?కు రావడం ధోనీకి ఇది రెండోసారి.చెన్నై తరఫున అత్యధిక పరుగులు బాదిన బ్యాటర్లు4699 - ధోని (204 ఇన్నింగ్స్)4687 - సురేష్ రైనా (171 ఇన్నింగ్స్)2721 - ఫాఫ్ డుప్లెసిస్ (86 ఇన్నింగ్స్)2433 - రుతురాజ్ గైక్వాడ్ (67 ఇన్నింగ్స్)1939 - రవీంద్ర జడేజా (127 ఇన్నింగ్స్) ఈ సీజన్?లో స్టంపింగ్?లోనూ మహీ తన మార్క్ చూపిస్తున్నాడు. వికెట్ల వెనకాల మెరుపు వేగంతో కదులుతున్నాడు. ఇటీవల ముంబయితో మ్యాచ్?లో సూర్యకుమార్ యాదవ్?ను సూపర్ స్టంపింగ్ చేసిన మహీ, తాజా మ్యాచ్?లో ఫిల్? సాల్ట్?కు చెక్ పెట్టాడు. ఈ రెండు స్టంపిగ్స్? కూడా రెప్పపాటు కాలంలో జరిగిపోవడం విశేషం. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్?గా మారాయి. మహీ ఫైర్ అంటూ ఫ్యాన్స్ కామెంట్లు పెడుతున్నారు.



# బాబర్ ఆజం ప్రత్యేక ఘనత

పాకిస్థాన్ స్టార్ బ్యాట్స్‌మన్ బాబర్ ఆజం న్యూజిలాండ్‌పై 83 బంతుల్లో 78 పరుగులు చేసి మంచి ఇన్నింగ్స్ ఆడాడు. కానీ బాబర్ ఆజం పాకిస్థాన్ జట్టును విజయపథంలో నడిపించలేక పోయాడు. బాబర్ ఆజం అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడినప్పటికీ పాకిస్థాన్ న్యూజిలాండ్‌తో జరిగిన మొదటి వన్డే మ్యాచ్‌లో 73 పరుగుల తేడాతో ఓడిపోయింది. అయితే బాబర్ హాఫ్ సెంచరీ సాధించడం ద్వారా ఓ ప్రత్యేక ఘనతను సాధించాడు. ఇది వన్డే క్రికెట్‌లో బాబర్ ఆజంకు 55వ అర్ధ సెంచరీ. ఈ ఘనతతో ఈ ఫార్మాట్‌లో అత్యధిక సెంచరీలు సాధించిన ఐదో పాకిస్థానీ క్రికెటర్‌గా యూనిస్ ఖాన్‌తో కలిసి బాబర్ ఆజం నిలిచాడు. ఈ జాబితాలో పాకిస్థాన్ మాజీ కెప్టెన్ ఇంజమామ్-ఉల్-హక్ 93 హాఫ్ సెంచరీలతో అగ్రస్థానంలో ఉన్నాడు. ఇంజమామ్ తర్వాత 77 హాఫ్ సెంచరీలు చేసిన మహ్మద్ యూసుఫ్, సయీద్ అన్వర్ 63, జావేద్ మియాందాద్ 58 అర్ధ సెంచరీలు చేశారు. ఇటీవల ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీలో బాబర్ ఆజం ప్రదర్శన బాగా లేకపోవడంతో వన్డే సిరీస్‌కు ముందు అతను చాలా ఒత్తిడిలో ఉన్నాడని గమనించాలి. ఈ క్రమంలో టీ20 జట్టు నుంచి బాబర్ ఆజం తొలగించబడ్డాడు. కానీ వన్డేలలో బాబర్ ఆజం రాణించినా పనిని పూర్తి చేయలేకపోయాడు. రిజ్వాన్ ప్రదర్శన కూడా పేలవంగా ఉంది. కివీస్‌తో తొలి వన్డే మ్యాచ్‌లో కీపర్-బ్యాట్స్‌మన్ మహ్మద్ రిజ్వాన్ ప్రదర్శన నిరాశపరిచింది. రిజ్వాన్ 34 బంతుల్లో 30 పరుగులు చేశాడు. ఇటీవలే టీ20 కెప్టెన్‌గా నియమితుడైన సల్మాన్ ఆఘా 58 పరుగులు చేశాడు. కానీ సల్మాన్ ఆఘాకు మరో ఎండ్ నుంచి ఎలాంటి మద్దతు లభించలేదు. చివరి ఆరుగురు బ్యాట్స్‌మెన్ మొత్తం మూడు పరుగులు చేయడం చాలా ఆందోళన కలిగించే విషయం. న్యూజిలాండ్ అంతర్జాతీయ బౌలర్ నాథన్ స్మిత్ నాలుగు వికెట్లు పడగొట్టి తన పనిని పూర్తి చేశాడు. మార్క్ చాప్‌మన్ తన అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శనతో తన మూడో వన్డే సెంచరీని సాధించాడు. మార్క్ చాప్‌మన్ డారిల్ మిచెల్‌తో కలిసి 199 పరుగల భాగస్వామ్యాన్ని పంచుకున్నాడు. ఈ క్రమంలో న్యూజిలాండ్ మొదటి ఇన్నింగ్స్ లో 344 పరుగులు చేసింది. మార్క్ చాప్‌మన్ 111 బంతుల్లో 132 పరుగులు చేయగా.. డారిల్ మిచెల్ 76 పరుగులు చేశాడు. అరంగేట్రం చేసిన మహ్మద్ అబ్బాస్ 26 బంతుల్లో 52 పరుగుల వేగవంతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అంతకు ముందు పాకిస్థాన్ అంతర్జాతీయ టీ-20 సిరీస్ లో ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది.

# రవీంద్ర జడేజా అరుదైన రికార్డ్

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ భారీ తేడాతో ఓటమిపాలైంది. దాదాపు 16 ఏళ్ల తరువాత చెన్నై వేదిక మీద సీఎస్కే మీద ఆర్సీబీ జట్టు తొలి విజయాన్ని అందుకుంది. ఈ మ్యాచ్‌లో సీఎస్కే ఆర్ రౌండర్ రవీంద్ర జడేజా చరిత్ర సృష్టించాడు. చెన్నై చెపాక్‌లో సీఎస్కే ప్లేయర్ అరుదైన ఘనత సాధించాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో 3,000 పరుగులు చేయడంతో పాటు 100 వికెట్లు తీసిన తొలి ఆటగాడిగా రవీంద్ర జడేజా నిలిచాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తో జరిగిన మ్యాచ్‌లో సీఎస్కే ప్లేయర్ జడేజా 25 పరుగులు చేయడం ద్వారా ఈ మైలురాయిని చేరుకున్నాడు. ప్రపంచంలోని అత్యుత్తమ ఆల్ రౌండర్లో ఒకడు మాత్రమే కాదు. వరల్డ్‌లో బెస్ట్ ఫీల్డర్లలో ఒకడిగా జడేజా సత్తా చాటాడు. ఆర్సీబీతో పదహారేళ్ల తరువాత చెన్నైలో ఓడిన మ్యాచ్ లో జడేజా స్పిన్ మాయాజాలం పనిచేయలేదు. జడేజా 3 ఓవర్లు వేసి వికెట్ లేకుండానే 37 పరుగులు ఇచ్చాడు. ఆల్ రౌండ్ ప్రతిభతో %ఖూా% చరిత్రలో అరుదైన ఆటగాడిగా రవీంద్ర జడేజా నిలిచాడు. శుక్రవారం రాత్రి ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లో 19 బంతుల్లో రెండు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 25 పరుగులకు చేరుకోగానే ఐపీఎల్ కెరీర్ లో 3,000 పరుగుల మైలురాయిని అందుకున్నాడు. మరోవైపు లీగ్ చరిత్రలో 100 వికెట్లు తీసిన బౌలర్‌గా ఉన్నాడు. తద్వారా ఐపీఎల్ చరిత్రలో ఈ ఫీట్ సాధించిన ఏకైక ఆటగాడిగా జడేజా సరికొత్త చరిత్ర లిఖించాడు. ఓవరాల్‌గా ఐపీఎల్‌లో 30.76 సగటు, 7.64 ఎకానమీ రేటుతో 160 వికెట్లు పడగొట్టాడు. సీఎస్కేకు ఆడుతూ 133 వికెట్లు సాధించాడు. డ్వేన్ బ్రావో 140 వికెట్ల తరువాత రెండో స్థానంలో నిలిచాడు జడేజా. చెపాక్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్ లో చెన్నై సూపర్ కింగ్స్ 50 పరుగుల భారీ తేడాతో ఓడిపోయింది. కాగా, చెన్నై వేదికలో 2008లో సీఎస్కే మీద ఆర్సీబీ గెలిచింది. ఆ తరువాత 17 ఏళ్లలో చెన్నై గడ్డ మీద ఆర్సీబీ నెగ్గడం ఇదే తొలిసారి. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 196/7 పరుగులు చేసింది. కెప్టెన్ రజత్ పాటిదార్ 32 బంతుల్లో 51 పరుగులు చేసి కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. 197 పరుగుల లక్ష్యంతో దిగిన సీఎస్కే బ్యాటర్లు తడబాటుకు లోనయ్యారు. సీఎస్కే నిర్నీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 146 పరుగులు మాత్రమే చేసింది. ఓపెనర్ రచిన్ రవీంద్ర 41 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ డకౌట్ అయ్యాడు. ఆర్సీబీ బౌలర్ జోష్ హాజిల్‌వుడ్ 3 వికెట్లు తీయగా, యష్ దయాల్ ఒకే ఓవర్లో రెండు వికెట్లు తీసి చెన్నైని ఇబ్బంది పెట్టారు. దాంతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్రత్యర్థి చెన్నై గడ్డపై 17 ఏళ్లకు చారిత్రాత్మక విజయాన్ని అందుకుంది.



# కోల్‌కతా, లక్నో మ్యాచ్ వాయిదా..

కోల్‌కతా: కోల్‌కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జెయింట్స్ మధ్య జరగాల్సిన మ్యాచ్ వాయిదా పడింది. ఆదివారం రోజు జరగాల్సిన మ్యాచ్ ను మంగళవారానికి వాయిదా వేస్తూ బీసీసీఐ రీషెడ్యూల్ చేసింది. షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 6న ఆదివారం నాడు కోల్‌కతా లోని ఈడెన్ గార్డెన్స్ లో కోల్‌కతా నైట్ రైడర్స్ తో లక్నో సూపర్ జెయింట్స్ తలపడాల్సి ఉంది. కానీ కోల్‌కతా పోలీసుల అభ్యర్థన మేరకు ఈ మ్యాచ్‌ను ఏప్రిల్ 6న కాకుండా ఏప్రిల్ 8న నిర్వహించాలని భారత క్రికెట్ నియంత్రణ బోర్డు నిర్ణయం తీసుకుంది. కొన్ని ఉత్సవాలు, కార్యక్రమాలు ఉన్నాయని ఆదివారం నాడు ఈడెన్ గార్డెన్స్ లో జరగాల్సిన మ్యాచ్‌కు పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేయడం కుదరదని, మ్యాచ్ రీషెడ్యూల్ చేయాలని కోల్‌కతా పోలీసులు రిక్వెస్ట్ చేశారు. దాంతో కేకేఆర్, లక్నో మ్యాచ్‌ను బీసీసీఐ అధికారికంగా రీ షెడ్యూల్ చేసింది. రెగ్యూలర్ టైమ్ రాత్రి 07:30 కి కాకుండా ఏప్రిల్ 8వ తేదీన మధ్యాహ్నం 03:30 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. దాంతో వచ్చే వారం నాడు సింగిల్ మ్యాచ్ ఉండనుంది. ఏప్రిల్ 8న (మంగళవారం) డబుల్-హెడర్ మ్యాచ్‌లు ఉన్నాయని బీసీసీఐ తన ప్రకటనలో స్పష్టం చేసింది. ప్రస్తుత





ఛాంపియన్లు కోల్‌కతా టీమ్ మంగళవారం మధ్యాహ్నం %బూా+% తో మ్యాచ్ ఆడనుంది. దాంతో చెన్నైలో %జూఖ% తో జరిగే మ్యాచ్‌కు వారికి 3 రోజుల విరామం దొరుకుతోంది. హైదరాబాద్ వేదికగా ఆదివారం షెడ్యూల్ చేసిన రెండో మ్యాచ్ యథాతథంగా జరగనుంది. సన్ రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ జెయింగ్స్ రాత్రి 7.30 గంటలకు ప్రారంభం కానున్న మ్యాచ్ లో తలపడనున్నాయి. ఏప్రిల్ 6న ఒకటే మ్యాచ్ కావడంతో మంగళవారం డబుల్ హెడర్ మ్యాచ్‌లు జరగనున్నాయి. మధ్యాహ్నం 3.30 గంటలకు కోల్‌కతా, లక్నో మ్యాచ్ ఈడెన్ గార్డెన్స్ లో ప్రారంభం కానుంది. అదే రోజు రాత్రి .7.30 గంటలకు పంజాబ్‌తో చెన్నై తలపడతాయి. ఐపీఎల్ 2025లో భాగంగా కోల్‌కతా నైట్ రైడర్స్ , లక్నో సూపర్ జెయింట్స్ మధ్య జరగాల్సిన 19వ మ్యాచ్‌ను రీషెడ్యూల్ చేస్తున్నాం. ఇది ఏప్రిల్ 6, 2025 కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో ఆదివారం జరగాల్సి ఉంది. కానీ ఉత్సవాల కారణంగా నగరం మొత్తం పోలీస్ సిబ్బందిని మోహరిస్తాం. దాంతో మ్యాచ్ కు సెక్యూరిటీ ఇవ్వడం వీలుకాదని.. రీషెడ్యూల్ చేయాలని బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ కి కోల్‌కతా పోలీసులు రిక్వెస్ట్ చేశారు. ఈ మేరకు బీసీసీఐ మ్యాచ్ రీషెడ్యూల్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఆదివారం, ఏప్రిల్ 6న సింగిల్ మ్యాచ్ డే అవుతుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్‌తో రాత్రి 7:30 గంటలకు మ్యాచ్ జరగనుంది. ఏప్రిల్ 8న డబుల్-హెడర్ మ్యాచ్ డే.. మధ్యాహ్నం 3.30 గంటలకు కోల్‌కతా, లక్నో మ్యాచ్ కోల్‌కతాలో ఉంటుంది. రాత్రి పంజాబ్ కింగ్స్, చెన్నై సూపర్ కింగ్స్ (మ్యాచ్ నంబర్ 22)లో తలపడనున్నాయి.

# నెం.9లో తాపీగా బ్యాటింగ్‌కు ధోనీ

## - ధోనీనీ ఏకిపారేస్తున్న సోషల్ మీడియా

17 ఏళ్ల తర్వాత సొంతగడ్డపై చిరకాల ప్రత్యర్థి రాయల్ చాలెంజర్స్ బెంగళూరు చేతిలో ఓటమిని చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులు జీర్ణించుకోలేక పోతున్నారు. ముఖ్యంగా అసలు గెలిచేందుకు పోరాటం చేయకుం డా, ఓటమి అంతరాన్ని తగ్గించడానికి ఆడటంపై మండిపడుతున్నారు. ఇక మాజీ కెప్టెన్, వెటరన్ ఎంఎస్ ధోనీపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 197 పరుగుల టార్గెట్ ఛేదనలో 100 పరుగులకే సగం వికెట్లు కోల్పోయన దశలో బ్యాటింగ్ కి రాకపోవడంపై మండిపడుతున్నారు. ఈ మ్యాచ్ లో 13వ ఓవర్లో శివమ్ దూబే ఔట్ కాగా, అప్పుడంతా ధోనీ బ్యాటింగ్ కి వస్తాడని అంతా ఎదురు చూశారు. అయితే అనూహ్యంగా స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ బ్యాటింగ్ కు వచ్చాడు. దీనిపై అందరూ విస్మయానికి గురయ్యారు. ఇక 16వ ఓవర్లో అశ్విన్ ఔటవడంతో అప్పుడు నెం.9లో తాపీగా ధోనీ బ్యాటింగ్ కు వచ్చాడు. దీనిపైనే ధోనీనీ ఏకిపారేస్తున్నారు. ధోనీ కెరీర్ లో ఇది అత్యంత లో పాయింట్ అని, ఇంతకన్నా అతను రిటైర్ అయితే మేలని సోషల్ మీడియాలో దుమ్మెత్తి పోస్తున్నారు. మరికొంతమంది ఫ్యాన్స్ సీఎస్కే ప్రణాళికలపై విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కీలకమైన మ్యాచ్ లో పవర్ ప్లేలో మూడు వికెట్లు పడిపోగానే, గెలుపు కోసం ప్రయత్నించకపోవడం, ధోనీని నెం.9లో ఆడించడం తదితర అంశాలపై ఏకి పారేస్తున్నారు. ఇక తనపై



తనకు నమ్మకం లేకనే ధోనీ నెం.9లో బ్యాటింగ్ కు వస్తున్నాడా..? అని ప్రశ్నిస్తున్నారు. మరికొంతమంది సందట్లో సడేమియా అన్నట్లు కేవలం హైప్, టికెట్లు అమ్ముకోవడం కోసమే ధోనీకి జట్టులో చోటు కల్పిస్తు న్నారని విమర్శిస్తున్నారు. ఏదేమైనా ఆర్సీబీని చిత్తుగా ఓడించడాన్ని చూద్దామని ఆశగా స్టేడియంలోకి వచ్చిన సీఎస్కే ఫ్యాన్స్ కు ఆర్సీబీనే రిటర్న్ గిఫ్ట్ ఇచ్చింది. ఇక స్టేడియంలో కొంతమంది సీఎస్కే అభిమానులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఎరుపు రంగులో గల లాలీపాప్ లు ప్రదర్శిస్తూ, ఆర్సీబీ ప్లేయర్లను వెక్కిరించారు. ప్రతి సంవత్సరం ఈ సాలా కప్ నమ్ దే అంటూ ఆర్సీబీ ఫ్యాన్స్ తమ జట్టును ఉత్తేజపరుస్తూ ఉంటారు. దానికి కౌంటర్ గా మీకు కప్పు రాదు, లాలీపాపే గతి అంటూ వ్యంగంగా ఏడిపించేందుకు సీఎస్కే ఫ్యాన్స్ ఇలా చేశారు. అయితే చేపాక్ గడ్డపై 17 ఏళ్ల తర్వాత సీఎస్కేను ఓడించి ఆర్సీబీ ఘనంగా ఈ వెక్కిరింపులను తిప్పికొట్టింది. అలాగే సీజన్లో రెండో విజయం సాధించి పాయింట్ల పట్టికలో టాప్ లో నిలిచింది. శుక్రవారం టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 196 పరుగులు చేసింది. రజత్ పతిదార్ కెప్టెన్స్ ఇన్నింగ్స్ (32 బంతుల్లో 51)తో స్టన్నింగ్ ఫిఫ్టీ చేశాడు. నూర్ అహ్మద్ మూడు వికెట్లతో సత్తా చాటి, పర్పుల్ క్యాప్ ను సొంతం చేసుకున్నాడు. అనంతరం చెన్నై ఛేదనలో చేతులెత్తేసింది. ఓవర్లన్నీ ఆడి.. 8 వికెట్లకు 146 పరుగులు చేసింది. ఓపెనర్ రచిన్ రవీంద్ర (31 బంతుల్లో 41, 5 ఫోర్లు) టాప్ స్కోరర్ గా నిలిచాడు. జోష్ హేజిల్ వుడ్ 3 వికెట్లతో సత్తా చాటాడు.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




# రామ్‌మందిర్ వాచ్‌ను ధరించిన సల్మాన్

**• అభ్యంతరం వ్యక్తం చేసిన ముస్లిం సంఘాలు**


బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ నటించిన సికిందర్ సినిమా ఆదివారం (మార్చి 30) విడుదల కానుంది. అయితే ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా సల్మాన్ ఖాన్ ఇటీవల ప్రత్యేక గడియారం ధరించి పోజులిచ్చాడు. ఈ గడియారం 'రామ జన్మభూమి ఎడిషన్' కు సంబంధించినది. ఇది సల్మాన్ అభిమానుల దృష్టిని బాగా ఆకర్షించింది. అదే సమయంలో వివాదాస్పదమూ అయ్యింది. సల్మాన్ రామ జన్మభూమి వాచ్ ధరించడంపై ముస్లిం సంఘాలు మండిపడుతున్నాయి. సల్మాన్ తప్పుచేశాడని, క్షమాపణ చెప్పాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఈ విషయం గురించి సోషల్ మీడియాలో చర్చలు జోరుగా సాగుతున్నాయి. 'సల్మాన్ ఖాన్ రామమందిరానికి సంబంధించిన వాచ్‌ను ధరించాడు. ముస్లింగా ఉన్నప్పుడు అలాంటి గడియారాన్ని ధరించడం హరామ్' అని ఆల్ ఇండియా ముస్లిం జమాత్‌కు చెందిన మౌలానా షాహబుద్దీన్ రజ్వీ సల్మాన్ పై విమర్శలు చేశారు. 'సల్మాన్ ఖాన్ భారతదేశంలో అత్యంత ప్రజాదరణ ఉన్న వ్యక్తి. ఆయనకు లక్షలాది మంది అభిమానులు ఉన్నారు. కానీ అతను ఓ ముస్లిం. వాచ్ ధరించడం సరైనదేనా? అది సల్మాన్ ఖాన్ అయినా లేదా మరే ఇతర ముస్లిం అయినా రామమందిరాన్ని లేదా మరే ఇతర ముస్లి మేతర అంశాలను ప్రచారం చేస్తే, అది చట్టవిరుద్ధం. దానిని హరామ్ గా పరిగణిస్తారు. షరియా సూత్రాలను పాటించాలని నేను సల్మాన్ ఖాన్‌ను కోరుతున్నాను" అని మౌలానా రజ్వీ డిమాండ్ చేశారు.

# శ్రీలంకలో ఎంజాయ్ చేస్తున్న భాగ్యశ్రీ

**• ఫొటోల్ షేర్ చేస్తూ హంగామా**

హీరోయిన్ భాగ్య శ్రీ బోర్సే గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ప్రస్తుతం ఈ బ్యూటీ వరస సినిమాలతో ఫుల్ జోష్‌లో ఉంది. రవితేజ మిస్టర్ బచ్చన్ మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది ఈ చిన్నది. ఈ సినిమా తర్వాత ఈ అమ్మడు క్రేజ్ అమాంతం పెరిగింది. దీంతో వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తాజాగా తన సోషల్ మీడియాలో శ్రీలంకలో వెకేషన్ ఎంజాయ్ చేస్తున్న ఫొటోలను షేర్ చేసింది. శ్రీలంకలో వెకేషన్ ఎంజాయ్ చేస్తూ.. బెడ్ పై మామిడిపండ్ల ముక్కలను పెట్టుకొని, వాటిని వయ్యారంగా తింటూ ఫొటోలకు ఫోజులిచ్చింది. ఈ ఫొటోలను ఈ ముద్దుగుమ్మ తన ఇన్ స్టాలో షేర్ చేస్తూ.. శ్రీలంక వైబ్ కు మ్యాచ్ అయ్యేలా కాస్త స్వీట్ నెస్.. ఎవరైనా మామిడిని ప్రేమించే వారున్నారా అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుం ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.





# దర్శకుడి కోసం కష్టపడుతున్న హృతిక్‌రోషన్

హృతిక్ రోషన్.. పేరుకి బాలీవుడ్ హీరో అయినా కూడా తెలుగులోనూ ఈయనకు ఫ్యాన్ ఫాలోయింగ్ బాగానే ఉంది. పైగా ఇప్పుడు ఎన్టీఆర్‌తో కలిసి వార్ 2లో నటిస్తున్నారు కాబట్టి హృతిక్ సినిమాల గురించి మనోళ్లు కూడా ఆరా తీస్తున్నారు. ఈ క్రమంలోనే వార్ 2 తర్వాత క్రిష్ 4 చేయబోతున్నారు హృతిక్ రోషన్. దీనికి దర్శకుడెవరో కూడా తేలిపోయిందిప్పుడు. హృతిక్ కెరీర్‌లో ఎన్ని సినిమాలున్నా.. క్రిష్ ఫ్రాంచైజీకి ప్రత్యేక స్థానం ఉంది. ఈ సిరీస్‌లో వచ్చిన కోయి మిల్ గయా, క్రిష్ 2, క్రిష్ 3 బ్లాక్‌బస్టర్ అయ్యాయి. అందుకే క్రిష్ 4 కోసం చాలా ఏళ్లుగా వేచి చూస్తున్నారు ఫ్యాన్స్. బడ్జెట్ కారణంగా హోల్డ్‌లో ఉన్న ఈ ప్రాజెక్ట్ ఎట్టకేలకు కన్ఫర్మ్ అయింది. హృతిక్ రోషన్ ఈ సినిమాతో దర్శకుడిగా మారుతున్నారు. 25 ఏళ్ళ కింద నిన్ను హీరోగా పరిచయం చేసిన నేను.. ఇప్పుడు దర్శకుడిగానూ పరిచయం చేస్తున్నానంటూ రాకేష్ రోషన్ ట్వీట్ చేసారు. ఆదిత్య చోప్రాతో కలిసి క్రిష్ 4 నిర్మిస్తున్నారీయన. త్వరలోనే ఈ సినిమా షూట్ షురూ కానుంది. మరి హీరోగా సక్సెస్ అయిన హృతిక్.. దర్శకుడిగానూ తన మార్క్ చూపిస్తారా లేదా అనేది చూడాలిక.

# ఉగాది రోజున 'ఆదిత్య 369' రీరిలీజ్ ఫంక్షన్



నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా రూపొందిన క్లాసిక్ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'ఆదిత్య 369'4 కె డిజిటలైజేషన్, 5.1 సౌండ్‌తో ఏప్రిల్ 4న రీ రిలీజ్ కానుంది. 1991లో విడుదలై సంచలన విజయాన్ని సాధించిన ఈ సినిమా రీ-రిలీజ్ సందర్భంగా మార్చి 30, ఉగాది రోజున నందమూరి బాలకృష్ణతో సహా చిత్రంలోని నటీనటులు, సాంకేతిక నిపుణులతో హైదరాబాద్ లో రీ- రిలీజ్ ఫంక్షన్ ఏర్పాటు చేశారు శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణ ప్రసాద్ ఈ సందర్భంగా శివలెంక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ "నందమూరి బాలకృష్ణ గారు రెండు విభిన్న పాత్రల్లో అలరించి, మా సంస్థకి భారీ విజయాన్ని, చిరస్మరణీయ గుర్తింపుని అందించిన 'ఆదిత్య 369' చిత్రాన్ని ఏప్రిల్ 4న రీ-రిలీజ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఆ సంతోషాన్ని పంచుకోవడానికి మా నటీనటులు, సాంకేతిక నిపుణులు, మీడియా సమక్షంలో ఈ ఉగాదికి రీ-రిలీజ్ ఫంక్షన్ ఏర్పాటు చేశాం. దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు గారు ఈ సినిమాను తెలుగు చలనచిత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా తీర్చిదిద్దారు. చక్కని థియేటర్లు కూడా లభించడంతో వైభవంగా రీ-రిలీజ్ చేస్తున్నాం" అని అన్నారు.

# వివాదంలో 'ఎల్ 2 ఎంపురాన్'

**• హింది వ్యతిరేక చిత్రంగా పేర్కొన్న ఆర్ఎస్ఎస్**

స్టార్ నటుడు మోహన్‌లాల్, పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన 'ఎల్ 2 ఎంపురాన్' చిత్రం వివాదంలో చిక్కుకున్నది. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఈ మూవీని హిందూ వ్యతిరేక చిత్రంగా అభివర్ణించింది. కాంగ్రెస్ ఈ చిత్రానికి మద్దతు ప్రకటించగా.. బీజేపీ మాత్రం మిన్నకుండిపోయింది. ఎంపురాన్ చిత్రం ఈ నెల 27న విడుదలైన విషయం తెలిసిందే. ఈ మూవీకి ప్రేక్షకుల నుంచి స్పందన వస్తున్నది. మోహన్ లాల్, పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన ఎల్ 2 ఎంపురాన్‌పై ఆర్ఎస్ఎస్ తీవ్రంగా విమర్శలు గుప్పించింది. ఆర్ఎస్ఎస్ మౌత్ పీస్ ఆర్గనైజర్‌లో ప్రచురించిన కథనం ప్రకారం.. ఈ చిత్రం 2002 గోద్రా అల్లర్ల నేపథ్యాన్ని ఉపయోగించి హిందూ వ్యతిరేక రాజకీయ ఎజెండాను ముందుకు తీసుకువస్తుందని ఆరోపించింది. ఈ మూవీ స్టోరీ హిందువులను కించపరచడమే కాకుండా.. ప్రత్యేకంగా హిందూ అనుకూల రాజకీయ భావజాలాలను లక్ష్యంగా చేసుకుంటుందని విమర్శించింది. ఈ సినిమా హిందూ వ్యతిరేక, బీజేపీ వ్యతిరేక కథనాన్ని వ్యాప్తి చేయడానికి ఒక మాధ్యమమని.. వాస్తవాలను ఉద్దేశపూర్వకంగా వక్రీకరించారంటూ మండిపడింది. భారతదేశంతో సహా ఉపఖండంలో జరుగుతున్న మారణహోమం మధ్య హిందువులను విలన్లుగా చిత్రీకరించే హిందూ వ్యతిరేక ప్రచార చిత్రం ఎంపురాన్ అంటూ మండిపడింది. బీజేపీ కేరళ ప్రధాన కార్యదర్శి పీ సుధీర్ మాట్లాడుతూ ఈ మూవీ తన దారిలో వెళ్తుందని.. పార్టీ సైతం తన పని తాను చేసుకుంటుందన్నారు. ఈ సినిమాతోనూ పార్టీ ప్రభావితం కాదని.. సంఘ్‌కు తమ అభిప్రాయాలను వ్యక్త పరిచే హక్కు ఉందని.. అది మంచి చిత్రమా? లేదా? అన్నది నిర్ణయించుకునే హక్కు ప్రేక్షకులకు ఉందని పేర్కొంది. కేరళ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, పాలక్కాడ్ ఎమ్మెల్యే రాహుల్ మమ్‌కుట్టతిల్ మూవీకి మద్దతు ప్రకటించారు. కశ్మీర్ ఫైల్స్, కేరళ స్టోరీ వంటి నిరాధారమైన అబద్ధాలు, మతపరమైన ద్వేషాలతో కూడిన చిత్రాలకు భావ ప్రకటనా స్వేచ్ఛను సమర్థించే వ్యక్తులు ఇప్పుడు ఎంపురాన్‌ను వ్యతిరేకిస్తున్నారని మండిపడ్డారు. మూవీని నిర్మించిన నిర్మాత పురస్కారానికి అర్హుడని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి దివంగత కొడియేరి బాలకృష్ణన్ కుమారుడు, నటుడు బినీష్ కొడియేరి పేర్కొన్నారు.





## టాలీవుడ్‌లో వరుస సినిమాలతో

# కీర్తిసురేష్ బిజీబిజీ

భోళా శంకర్ వచ్చి రెండేళ్లు కావొస్తుంది.. ఇప్పటి వరకు మరో తెలుగు సినిమా సైన్ చేయలేదు కీర్తి సురేష్. దానికి ముందు దసరాలో నానితో నటించారీమే. ఈ సినిమాలో వెన్నెల పాత్రకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఆ తర్వాత ఆఫర్స్ కూడా బాగానే వచ్చాయి. కానీ తమిళం, హిందీపైనే ఎక్కువగా ఫోకస్ చేసారు కీర్తి. తాజాగా మళ్లీ ఈమె చూపులు టాలీవుడ్‌పై పడుతున్నాయి. కీర్తి సురేష్ ఓకే అనాలే గానీ తెలుగులో ఈమెకు అవకాశాల కొరత ఎప్పుడూ రాలేదు. కాకపోతే చాలా సెలెక్టివ్‌గా కథలు ఎంచుకుంటారు కీర్తి. పైగా పెళ్లి హడావిడి, బాలీవుడ్ డెబ్యూ ఇవన్నీ ఉండేసరికి తెలియకుండానే తెలుగులో భారీ బ్రేక్ వచ్చేసింది. దీన్ని ఒకేసారి తీర్చేయాలని చూస్తున్నారు ఈ బ్యూటీ. అందుకే రెండు తెలుగు సినిమాలు సైన్ చేసినట్లు తెలుస్తుంది. కీర్తి సురేష్ నటిస్తున్న రివాల్వర్ రీటా, కన్నివేది త్వరలోనే విడుదల కానున్నాయి. వీటితో పాటు మలయాళంలో టొవినో థామస్‌తో ఓ సినిమా చేస్తున్నారు. అలాగే హిందీలో రణ్‌బీర్ కపూర్ సినిమాలోనూ ఆఫర్ వచ్చినట్లు టాక్. ఇవన్నీ ఉండగానే.. తాజాగా తెలుగులో నితిన్, విజయ్ దేవరకొండ సినిమాల్లో కీర్తికి ఆఫర్ వచ్చినట్లు తెలుస్తుంది. నితిన్ హీరోగా వేణు తెరకెక్కించబోయే ఎల్లమ్మ సినిమాలో కీర్తి సురేష్ హీరోయిన్‌గా ఎంపికైనట్లు ప్రచారం జరుగుతుంది. అలాగే విజయ్ దేవరకొండ, రవికిరణ్ కోలా రౌడీ జనార్ధనలోనూ ఈ భామే హీరోయిన్. ఈ రెండూ దిల్ రాజే నిర్మించబోతున్నారు. గతంలో బ్యానర్‌లో నేను లోకల్ చేసారు కీర్తి. మొత్తానికి కాస్త గ్యాప్ ఇచ్చినా..ఒకేసారి రెండు క్రేజీ ప్రాజెక్ట్‌లతో రాబోతున్నారు ఈ బ్యూటీ.